

20

రాజా బహదూర్ వెంకటరామారెడ్డి 148 జయంతి వేడుకల సందర్భంగా బుద్వేల్‌లో నిర్మిస్తున్న రెడ్డి హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మేడ్చల్

బుధవారం 23 ఆగస్టు 2017 20





ఏకాభిప్రాయం

- జిల్లా సస్యశ్యామలం అవుతుంటే అభ్యంతరాలను చెప్పలేం
- భూములు నష్టపోతున్న రైతులకు భూమితో పాటు ఉద్యోగాలు కల్పించాలి
- జిల్లాలోని అన్ని చెరువులు నింపాలి
- అటవీ, ప్రభుత్వ భూముల్లో కాలువలు నిర్మించాలి
- 'కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణం'పై ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు

కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎటువంటి అభ్యంతరం లేదని ఆయకట్టు రైతులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లోని పలు చెరువుల్లోకి కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి సాగు నీటిని మళ్లించేందుకై మంగళవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో కలెక్టర్ ఎంవీరెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. సభకు మేడ్చల్, శామీర్‌పేట మండలాల్లోని తుర్కపల్లి, మురహరిపల్లి, యాడారం, లాల్‌గడిమలక్‌పేట, ఘణపూర్, రాజబొల్లారం, అక్కర్జాపేట, పూడూరు గ్రామాలకు చెందిన దాదాపు వెయ్యి మంది రైతులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గొప్పవరమని, తమకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

వార్త 7 లో..

2011 భూసేకరణ చట్ట ప్రకారం ..



ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోనున్న రైతులకు 2011 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. నష్ట పరిహారం అందించిన అనంతరం కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. రీ సర్వే నిర్వహించి మేడ్చల్ నియోజక వర్గంలోని 50వేలు ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

- ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

భూగర్భ జలాలు పెరుగుతాయి



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండు మండలాల్లోని 28 గ్రామాల్లోని చెరువులను నింపి భూగర్భ జలాలు పెంపొందించేందుకు వీలు కలుగుతుంది. దాదాపు 21 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. కాలువల ఏర్పాటుతో పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకుంటాం. - కలెక్టర్ ఎంవీరెడ్డి

ఈ ప్రాంతానికి వరం



మేడ్చల్ ప్రాంతానికి కాళేశ్వరం ప్రాజెక్టు రావటం ఇక్కడి ప్రజల అదృష్టం. ప్రాజెక్టుతో మేడ్చల్ మండలం అభివృద్ధిలో మరింత ముందుకు దూసుకెళుతుంది. చెరువులు నింపిన పక్షంలో లాభదాయకమవుతుంది. అందరూ సహకరించాలి.

- శైలజ, మేడ్చల్ జడ్పీటీసీ

ప్రాజెక్ట్ రావడం శుభపరిణామం



కాళేశ్వరం ప్రాజెక్ట్ ఈ మండలాలకు రావడం శుభపరిణామం. ఈ ప్రాజెక్ట్ నీటితో చెరువులను నింపడంతో ఆయకట్టు సాగు పెరుగుతుంది. సాగునీటి వనరులు లేక కరువుతో అల్లాడుతున్న రైతులకు ఈ ప్రాజెక్టు గొప్పవరం. ఈ ప్రాజెక్టు రాకతో బీళ్లుగా ఉన్న భూములు పంటలతో కళకళలాడనున్నాయి.

- సింగం ఆంజనేయులు

తెరుచుకోని బ్యాంకులు



9

దేశవ్యాప్త బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో మంగళవారం జిల్లా వ్యాప్తంగా బ్యాంకులు మూతపడ్డాయి. ప్రభుత్వ, గ్రామీణ ప్రాంతీయ బ్యాంక్‌లతో పాటు ప్రైవేటు రంగ బ్యాంక్‌ల ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొనడంతో అన్ని బ్యాంక్‌లు తెరుచుకోలేదు. దీంతో బ్యాంక్ లావాదేవీలు స్తంభించి పోయాయి. సమ్మెతో పలువురు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.



ఎదులాబాద్‌లోని మైనారిటీ గురుకుల పాఠశాల

భర్తీ కాని గురుకుల సీట్లు

- ఇంకా నిండని మైనారిటీ గురుకుల పాఠశాల సీట్లు
- ప్రారంభమై మూడు నెలలు కావొస్తోంది
- 73 మంది ముస్లిం బాలికల సీట్లు ఖాళీ
- సీట్లు భర్తీ చేయడంలో అధికారులు విఫలం

7

మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

- లక్ష్యాన్ని చేరుకోవాలి
- మొక్కల సంరక్షణకు, జియోట్యాగింగ్‌కు చర్యలు
- గ్రామసభల్లో మొక్కల ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్

7

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

● హైవేపై స్పీడ్ లేజర్ గన్స్ ఏర్పాటు
● మీర్జాగూడ సమీపంలో 100 టన్నుల వే బ్రిడ్జి
● ఏపనైనా నేరుగా కార్యాలయానికి రావాలి
● దళారులను ఆశ్రయించొద్దు
● వికారాబాద్ జిల్లా రోడ్డు రవాణా అధికారి దుర్గాదాస్



వికారాబాద్ అర్బన్ : ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు చేపడుతున్నాం. జిల్లాలో మొత్తం 172 స్కూల్ బస్సులు ఉన్నాయి. ఈ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయడం జరిగింది. మరో 15 బస్సులు ఫిటినెస్‌కు రాలేదు. ఆ బస్సులు చాలా కాలం అయి ఉండవచ్చు. ప్రస్తుతం రోడ్డుపైన తిరుగుతున్న ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాం. జిల్లావ్యాప్తంగా 27,797 ఆటోలు, 4335 సరుకుల రవాణా వాహనాలు, 36 టూరిస్ట్ వాహనాలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మద్యం తాగి వాహనాలు నడపడం, అజాగ్రతగా వ్యవహరించడం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇరుకు రోడ్ల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరుగుతోంది. అదేవిధంగా మా శాఖ తరపున ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్‌కు వచ్చే ప్రతి వాహనం వెనుక కొన్ని సూచనలు, సలహాలను రేడియంతో అతికించేలా చర్యలు తీసుకుంటున్నాం. అదేవిధంగా ప్రధాన రోడ్లపై అక్కడక్కడ బ్యానర్ల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నాం. 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారు తమ అడ్రస్, జన్మదిన, ఆధార్ ధ్రువపత్రాలు ఇచ్చి లెర్నింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి. దళారులను ఆశ్రయించొద్దు. దళారులను ఆశ్రయించి డబ్బులు వృథా చేసుకుంటే వారిదే బాధ్యత. ఆన్‌లైన్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సును దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందనేది అందరూ గుర్తించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా నుంచి రూ.21 కోట్ల ఆదాయం గడించాలనే లక్ష్యం రవాణా శాఖకు విధించారు. ఏప్రిల్ నుంచి జూల్ 31 వరకు రూ. 9.12 కోట్ల ఆదాయం సమకూరింది. మన్నెగూడ, బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తయిన తరువాత ఈ రోడ్డుపై వేగం నియంత్రణ కోసం స్పీడ్ లేజర్ గన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లాకు 4 స్పీడ్ లేజర్ గన్స్ మంజూరయ్యాయి. అదే విధంగా 5 డ్రంక్ అండ్ డ్రైవ్ పరికరాలు మంజూరు చేశారు. మోతాదుకు మించి అధిక లోడుతో వెళ్లే వాహనాలను గుర్తించేందుకు మీర్జాగూడ సమీపంలో ఎకరా స్థలంలో రూ.36 లక్షలతో 100 టన్నుల వే బ్రిడ్జి ఏర్పాటు చేసే విధంగా చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ప్రమాదాలను నివారించే ఆస్కారం ఉంది. ప్రస్తుతం జిల్లాలో సిబ్బంది కొరత ఉంది. రాబోయే రోజుల్లో బీజాపూర్ జాతీయ రహదారిపై చెక్‌పోస్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ఇదిలాఉంటే, ప్రతి ఒక్కరికి లైసెన్సులు అందించేందుకు ముందుగా తాండూరులో లెర్నింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో చర్చించడం జరిగింది. ఆ తరువాత జిల్లాలో వివిధ ప్రాంతాల్లో లైసెన్స్ మేళా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నాం.

పశుగ్రాసంలో రారాజు దశరథ గడ్డి

● బహువార్షిక చెట్టుజాతి పశుగ్రాసం
● ఐదేళ్లపాటు పచ్చిమేతనిచ్చే రకం
● దాణాఖర్చును తగ్గిస్తూ పోషక విలువలున్న గ్రాసం
● పాడిపశువులు, కుందేళ్లు, జీవాలకు అనుకూలం

వ్యవసాయం



షాద్‌నగర్: వ్యవసాయ అనుబంధంగా చేపట్టిన పాడిపశువుల పోషణకు దశరథ గడ్డి (హెడ్జ్‌లూసర్న్) రారాజుగా నిలుస్తున్నది. పచ్చిమేతలో ఏకవార్షిక, బహువార్షిక రకాలు ఎన్ని వచ్చినా... మంచి పోషక పదార్థాలున్న దశరథగడ్డికి ఆదరణ పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్న దశరథగడ్డి పాడిపశువుల పోషణ, కుందేళ్ల, మేకలు, గొర్రెల పెంపకానికి మంచి గ్రాసంగా పేరు పొందుతున్నది. చెట్టు జాతికి చెందిన బహువార్షిక దశరథ గడ్డిని ఒక్కసారి సాగుచేస్తే ఐదేళ్లపాటు పశుగ్రాసాన్ని ఇస్తుంది.

వెంటాడుతున్న పశుగ్రాసం కొరత

వర్షాభావ పరిస్థితుల్లో వెంటాడుతున్న వ్యవసాయ రంగంపై ఆధారపడి నష్టాలను చవిచూస్తున్న రైతన్నలు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం వ్యవసాయ అనుబంధ ఉపాధిపై దృష్టిపెడుతున్నారు. పాడిపశువుల పోషణ, కుందేళ్లు, గొర్రెలు, మేకల పెంపకంపై మక్కువ చూపుతున్నారు. పాడిపశువుల పోషణలో పచ్చిమేత లభించక, దాణాఖర్చులు పెరిగి నష్టపోతున్నారు. వేసవి వచ్చిందంటే పశుగ్రాసం లభించక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పచ్చిమేత లభించక ఎండుగడ్డి, దాణా పైననే ఆధారపడి పశుపోషణను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దాణా ఖర్చులను తగ్గించుకొని అధిక పాల ఉత్పత్తిని సాధించడానికి దశరథగడ్డి సాగు పాడి పరిశ్రమకు అనుకూలంగా మారుతున్నది.



సాగు విధానం

ఎర్ర, చెక్క, నల్లరేగడి పొలాల్లో సైతం దశరథ గడ్డిని సాగుచేసుకోవచ్చు. వర్షాధారంగానే కాకుండా ఆరుతడి కింద సాగుచేసుకోవచ్చు. వర్షాధారంగా జూన్ నుంచి అక్టోబర్ వరకు, ఆరుతడిగా ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు. కావాల్సినంత సేంద్రియ ఎరువును చల్లుకుని 50 సెంటీమీటర్ల ఎడమలో నాగటి సాళ్లు దున్ని, రెండు సెంటీమీటర్ల లోతు మించకుండా విత్తనాలను వేసుకోవాలి. ఎకరానికి నల్లరేగడి భూముల్లో ఎనిమిది కిలోల విత్తనం, చెల్క, ఎర్ర నెలల్లో 10 కిలోల విత్తనం అవసరమవుతుంది.

ఏడాది పొడవునా పశుగ్రాసం

బహువార్షిక రకానికి చెందిన హెడ్జ్‌లూసర్న్‌ను ఒక్కసారి సాగుచేస్తే ఐదేళ్లపాటు పశుగ్రాసాన్ని పొందవచ్చు. విత్తనం మొలకెత్తిన 90 రోజుల్లో మొదటి కోత వస్తుంది. ఆ తరువాత ప్రతి 40 రోజులకో కోతను తీసుకోవచ్చు. తగిన యాజమాన్య పద్ధతులను పాటిస్తే ఏటా ఎకరం సాగులో 50 నుంచి 60 టన్నుల పశుగ్రాసాన్ని పొందవచ్చు. పప్పు జాతికి చెందిన దశరథ గడ్డిని లేతగా ఉన్నప్పుడే కోసి, చాపుకట్టర్‌తో కత్తరించి వేస్తే పశువులు ఎంతో ఇష్టంగా తింటాయి. 20 శాతం మాంసకృత్తులు, 20 శాతం పీచు పదార్థాలున్న దశరథ గడ్డితో పాల ఉత్పత్తి పెరుగుతుంది. పాడిపశువులకు 75 శాతం ధాన్యం జాతి గడ్డిని, 25 శాతం దశరథ గడ్డిని ఇస్తూ రైతులు దాణా ఖర్చులను తగ్గించుకోవచ్చు. కుందేళ్లు, మేకలు, గొర్రెలకు కూడా దశరథ గడ్డిని వేసుకుని లాభాలు పొందవచ్చు.

దశరథ గడ్డి విస్తరణకు కృషి

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీలోని బీవీరావు నగర్‌కు చెందిన నాదేళ్ల బ్రహ్మయ్య దశరథ గడ్డి విస్తరణకు కృషి చేస్తున్నారు. ఐదేళ్ల క్రితం కుందేళ్ల పోషణ కోసం సాగుచేసిన దశరథ గడ్డి పాడి పశువుల పోషణకు ఎంతో అనుకూలంగా ఉందని గ్రహించి రైతుల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. స్వయంగా దశరథ గడ్డి విత్తన ఉత్పత్తిని చేపట్టి తెలుగు రాష్ట్రాల్లో పాడి రైతులకు విక్రయిస్తున్నారు. కిలో 800 రూపాయలకు విక్రయిస్తూ మంచి పోషక విలువలున్న పశుగ్రాస ఉత్పత్తికి దోహదపడుతున్నారు. తన వద్దకు వచ్చిన రైతులకు విత్తనాలు విక్రయించడమే కాకుండా సాగు విధానాన్ని, వినియోగాన్ని వివరిస్తూ చైతన్యపరుస్తున్నారు. నాదేళ్ల బ్రహ్మయ్య చేస్తున్న కృషిని పశుసంవర్ధకశాఖ అధికారులు సైతం ప్రోత్సహిస్తున్నారు.



రైతుల్లో చైతన్యం తెస్తున్నా..

పాడిపశువుల పోషణ, కుందేళ్లు, గొర్రెలు, మేకల పెంపకానికి అనుకూలమైన దశరథ గడ్డి సాగు కోసం రైతుల్లో చైతన్యం తీసుకువస్తున్నా. మొదటగా కుందేళ్ల పోషణ కోసం సాగుచేసిన బహు వార్షిక పప్పుజాతి దశరథగడ్డి పాడిపశువుల పోషణ, మేకల, గొర్రెల పెంపకానికి ఎంతో లాభదాయకమని గ్రహించాను. స్వయంగా విత్తన ఉత్పత్తిని చేపట్టి తోటి రైతులకు సరఫరా చేస్తున్నాను. మంచి పోషక విలువలున్న హెడ్జ్‌లూసర్న్ సాగుతో పాడిపశువుల పోషణ లాభదాయకంగా ఉంటుంది. విత్తనాలు, సలహాలు కావాల్సిన రైతులు 9666333850 నెంబర్‌కు కాల్ చేయండి.

-నాదేళ్ల బ్రహ్మయ్య, రైతు బీవీరావునగర్



పాడి రైతుకు లాభదాయకం

పాడి పశువులను పోషిస్తున్న రైతులు దశరథగడ్డిని సాగుచేసుకుంటే ఎంతో లాభదాయకంగా ఉంటుంది. సాగునీరు అందిస్తే ఏడాది పొడవునా పచ్చిమేతను ఇచ్చే దశరథగడ్డిలో ప్రోటీన్లు అధికంగా ఉండడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకుని పెరిగే బహువార్షిక దశరథగడ్డిని సాగుచేసుకుంటే దాణా ఖర్చు తగ్గుతుంది. పాడిపశువులను పోషిస్తున్న రైతులు దశరథగడ్డిని సాగుచేసుకోవాలి.

-డాక్టర్ అశోక్,
ఏడీ, పశుసంవర్ధకశాఖ,
షాద్‌నగర్

400 సంవత్సరాల నాటి హనుమాన్ ఆలయం

భక్తి

శామీర్‌పేట రూరల్: భక్తుల కోర్కెలను తీర్చుతు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న హనుమాన్ ఆలయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం దేవరయాంజాల్ గ్రామంలో వెలిసియున్నది. ఈ ఆలయం సుమారుగా 400 సంవత్సరాల పురాతనమైనదిగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో పెండ్లి కాని యువతులు మండల దీక్షలు చేస్తే తప్పకుండా కల్యాణం జరుగుతుందని గ్రామస్థుల నమ్మకం. ప్రతి శనివారం గ్రామంలోని భక్తులే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి దాదాపుగా 1000 మంది వరకు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయంలోని హనుమంతుడిని గ్రామ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, దాతల సహకారంతో వెండి కవచంతో రూపుదిద్దారు. విగ్రహ ప్రతిమ చూడముచ్చటగా భక్తులకు కనువిందు చేస్తుంది. ఇంకా ఈ ఆలయ గోపురాలను, ప్రహరీలను దాతల సహాయంతో నూతనంగా నిర్మిస్తున్నారు. ఆలయంలో 25 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠించుటకు త్వరలోనే భూమి పూజ చేస్తామని గ్రామ సర్పంచ్ వివరించారు.



ఆలయంలో కొలువైన హనుమంతుడు

జీవోలు సాధించే సంఘం పీఆర్‌టీయూ ఒక్కటే

● సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

ఉద్యోగపర్వం

మేడ్చల్ : జీవోలు సాధించే సంఘం పీఆర్‌టీయూ ఒక్కటే. పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘం. దాదాపు 90 శాతం మెంబర్‌షిప్ ఉన్న సంఘం పీఆర్‌టీయూ. సర్వీస్ రూల్స్, మహిళలకు 90 రోజుల చైల్డ్ కేర్ సెలవులు, పీఆర్‌సీ బకాయిలు తదితర సమస్యలపై పోరాడింది పీఆర్‌టీయూ. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలపై పీఆర్‌టీయూ పోరాటాలు చేసింది. దాదాపు 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌ను సాధించాం. దానికి అనుగుణంగా ఎంఈవో, డిప్యూటీ డీఈవో, జూనియర్ లెక్చరర్ పోస్టులు నింపేందుకు పీఆర్‌టీయూ సంఘం ప్రయత్నిస్తుంది. అంతేకాకుండా హెల్త్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తుంది.





స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో కబడ్డీ అండర్ -17లో సంస్కార్ ఇన్నోవేటీవ్ పాఠశాల జట్టు మొదటి స్థానంలో నిలవగా, అండర్ -14లో పట్టణంలోని న్యూలిటిల్‌లిల్లీ పాఠశాల జట్టు మొదటి స్థానంలో నిలిచింది. విజేత జట్లకు మంగళవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మీ, జడ్పీటీసీ శైలజ, ఎండీవో దేవసహాయం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అమరం మోహన్‌రెడ్డి తదితరులు బహుమతులను అందజేశారు.

-మేడ్చల్

యాచకురాలి మృతి



మృతి చెందిన యాచకురాలు

కీసర: యాచకురాలు మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందిజ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం కీసరలో కొంత కాలంగా భిక్షాటన చేసుకుంటూ దాదాపు 80 సంవత్సరాల వయస్సు గల ఓ మహిళ జీవనం సాగిస్తోంది. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆ యాచకురాలు మంగళవారం మృతి చెందింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈమేరకు పోలీసులు మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేందర్ గౌడ్ తెలిపారు.

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఘట్‌కేసర్: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న పదిహేను క్వింటాళ్ల బియ్యం, టాటాఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మలరామారం మండలం, తిమ్మాపూర్ పంచాయతీ జివ్విరాళ్ల తండాకు చెందిన బుక్యా రవి(35) ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాలలో కిలో పది రూపాయల చొప్పున కొనుగోలు చేసి యాదాద్రి జిల్లాకు తరలిస్తుంటాడు. మంగళవారం రాత్రి యంనంపేట్ చౌరస్తా వద్ద 30 బస్తాలలో బియ్యంను టాటాఏస్ ఆటోలో తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

చెక్‌పోస్టును తనిఖీ చేసిన డీసీపీ ఉమామహేశ్వర శర్మ

ఘట్‌కేసర్: పోలీసుస్టేషన్ పరిధిలోని కెపాల్ సమీపంలో వినాయక చవితి, బక్రీద్ పండగల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ ఉమామహేశ్వర శర్మ మంగళవారం సాయంత్రం పరిశీలించి తనిఖీ చేశారు. ప్రతి సంవత్సరం పండుగలు, ఆందోళనల సమయంలో కెపాల్ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేస్తుంటారు. ఈ యేడాది వినాయక చవితి, బక్రీద్ పండుగలు ఒకేసారి రావడంతో ముందుగానే చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా బక్రీద్ పండుగకు ఇతర జిల్లాల నుంచి పశువులను అక్రమంగా రవాణా చేసే అవకాశాలు ఉన్నందున చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, బీబీనగర్ సిఐలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



కెపాల్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలిస్తున్న డీసీపీ ఉమామహేశ్వర శర్మ

'హరితహారం' విజయవంతం చేయాలి

● మొక్కలు నాటిన ఎమ్మెల్సీ ప్రభాకర్

ఘట్‌కేసర్: పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కోరారు. మంగళవారం ఘట్‌కేసర్‌లోని ఓఆర్ఆర్ చౌరస్తా వద్ద మంత్రుల, ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల వ్యక్తిగత సహాయకులు (పిఎ) ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరిగిపోయిన అడవుల శాతాన్ని పెంపొందించడానికి హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జనాభా ప్రాతిపాదికన 33 శాతం అడవులు ఉండాల్సి ఉండగా, అ నిష్పత్తి భారీగా తగ్గిందన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు. నాటిన మొక్కలను ఇంట్లో మన పిల్లలను చూసుకున్నట్లు చూసుకోవాలని సూచించారు. ఈ మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పిఎలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, పిఎలు సంపత్‌కుమార్, సంతోష్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రావణ్, మధుసూదన్, నాయుడు, రాఘవేంద్ర, వంశీ, ప్రకాష్, రాజేష్, సుబాన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయపల్లి కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఓఆర్ఆర్ వద్ద మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ ప్రభాకర్

మహాధర్నాను విజయవంతం చేయాలి

● రాష్ట్రోపాధ్యాయ సంఘం

కీసర రూరల్ : సీపీఎస్ వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు యం. రామలింగారెడ్డి, బి.వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. సీపీఎస్ అంతం-ఎస్టీయూ పంతం అనే నినాదంతో సంఘం పక్షాన ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28న జాక్టో పక్షాన జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రం సమర్పిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న పింఛన్ విద్రోహ దినంకు ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి ధర్నాకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. 2004లో ప్రవేశపెట్టిన నూతన పింఛన్ విధానం చట్టం కాకుండానే అమలవుతున్న ఈ విధానంతో లక్షా పదిహేడు వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పింఛన్ విధానానికి దూరమై ఆందోళన చెందుతున్నారని వెల్లడించారు. 30 సంవత్సరాలకు పైగా బాధ్యతలు నిర్వర్తించిన వారి భవిష్యత్తుని వార్ధక్యంలో ఆదుకుని పింఛన్ ఇవ్వవలసిన బాధ్యత ఆయా ప్రభుత్వాలదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసినా తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినెట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించేంత వరకు ఉద్యమాలకు వెనుకాడబోమని వారు స్పష్టం చేశారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పల్లారావు, సోమేశ్వర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సీపీఎస్ రద్దు పోరాట కమిటీని మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా మధు, కార్యదర్శిగా అవినాష్, మహిళా అధ్యక్షురాలుగా ప్రసన్నలక్ష్మి లను నియామకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటిన రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్‌లో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ హాజరై రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చే విధంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవఅధ్యక్షులు నరేంద్రస్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ ప్రసాద్, కలెక్టరేట్ ఉద్యోగులు బాల్‌రాజ్, కిరణ్, మధు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు



వినాయక ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ ఇతర అధికారులు

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన..

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం పెద్ద చెరువులో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నిమజ్జన ఏర్పాట్లను ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే నిమజ్జనానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందన్నారు. రెవెన్యూ, ఆర్ అండ్ బీ, విద్యుత్, పోలీసులు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని ఆయన తెలిపారు. మండలం నుంచేకాక హైదరాబాద్ నుంచి వినాయక నిమజ్జనానికి భక్తులు వస్తారనీ, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను ముందుగానే పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం విశ్వ కంపెనీ వారు వినాయక నిమజ్జనానికి క్రేన్ సదుపాయం కల్పిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, సీఐ భాస్కర్‌రెడ్డి, ఆర్ అండ్ బీ జేఈ కరుణాకర్, ఇరిగేషన్ ఏఈ నర్సయ్య, ట్రాన్స్‌కో ఏఈ మోష, ఆర్‌ఐ సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్ ఎంవీరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు, కార్మికులు

దుండిగల్: గ్రామ పంచాయతీలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించడం, కనీస వేతనం, ప్రభుత్వ గ్రాంట్ ద్వారా మంజూరు చేయడం వంటి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి సుభాష్, మేడ్చల్ జిల్లా సంఘం కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గం సభ్యులు కరుణాకర్ రెడ్డి, సుజాత, కుత్బుల్లాపూర్ మండల సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు ఉద్యోగులతో కలిసి మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌ను వేరువేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. సీనియారిటీ ప్రకారం అర్హులైన సిబ్బందిని రెగ్యూలర్ చేయాలి. ఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్టుల్లో నియామకం చేపట్టాలి. గ్రామపంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది చాలీచాలని వేతనాలతో చాకిరి చేస్తున్నారు. ప్రతి రోజూ ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న పంచాయతీ ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

'బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి '

కీసర రూరల్ : బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశం మోర్చా జిల్లా అధ్యక్షుడు డి.ఎన్.వెంకటేష్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో మోర్చా కమిటీల నియామకాలను వేగంతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. సమావేశంలో నాగేశ్వర్‌రావు, మహేశ్‌కుమార్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాధవరం కాంతారావు

LOANS

★ DHPPL NBFC Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, **Contact:7087000606** AJH-281

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడ్‌మెట్ : నేరేడ్‌మెట్ విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్‌లో మరమత్తులు కారణంగా బుదవారం ఈ ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాను సాయత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఎఇ జి సైదులు మంగళవారం తెలిపారు. గీతా నగర్, సాయినాథపురం, లక్ష్మీనగర్, షఫినగర్, ఓల్డ్‌సఫిల్‌గూడ, గణేష్‌నగర్, భరత్ నగర్, ఆఫీసర్స్‌కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

గ్రహణం వీడిన ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ

- రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు
- ఎంపీ, కార్పొరేటర్ల జోక్యంతో మంత్రి ఆదేశాలతో మోక్షం
- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోనే పనులు చేపట్టాలని కేటీఆర్ ఆదేశం
- ఆర్అండ్‌బీ నుంచి జీహెచ్ఎంసీకి బదిలీ అయిన ఆర్‌యూబీ పనులు


మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్లు

మల్కాజిగిరి : రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆనంద్‌బాగ్ రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించినట్లయింది. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు రెండేళ్లుగా ఆగిపోయి గ్రహణం పట్టింది. అయితే ఈ బ్రిడ్జి పనులు ప్రారంభించేందుకుగాను, జీహెచ్ఎంసీ మేయర్, ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా మల్కాజిగిరికి ఎవరు వచ్చిన వారిని ఆ బ్రిడ్జి వద్దకు తీసుక వెళ్లి మాకు ఈ బ్రిడ్జి పనులు తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులను సందర్శింపచేసే వారు. అయితే ఈ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించే ముందు ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో పనులు జరిగేలా ఆదేశాలు ఉండేవి. కాని ఏడాది క్రితమే ఆర్అండ్‌బీని సైతం జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో అప్పటినుంచి బ్రిడ్జి నిర్మాణ పనులు ఎప్పుడో ఆగిపోయాయి. నిధుల లేమి ఓ కారణం అయితే, బ్రిడ్జి కింద ఉన్న మంచి నీటి పైపులు తొలగించే పనులు మరో సమస్యగా ఉండేది. వీటికి తోడు ఈ బ్రిడ్జి నిర్మాణంతో తమ ఆస్తులను కోల్పోతున్న కొందరు బాధితులు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించినట్లు తెలిసింది. దీంతో రెండేళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణం ఓ అడుగు ముందుకు నాలుగు అడుగుల వెనక్కు అన్న చందంగా తయారైంది. రెండేళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ సమస్యలు సైతం అధికం అయ్యాయి. ఈ రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులు సైతం రెండున్నర సంవత్సరాలుగా వ్యాపారాలు లేక మూసుకోవాల్సిన దుస్థితి ఎదురైంది. దీనిపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు ఆందోళనలు, ధర్నాలు సైతం నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.


రెండేళ్లుగా అసంపూర్తిగా మిగిలిన ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ

మంత్రి కేటీఆర్ జోక్యంతో కొలిక్కి వచ్చిన బ్రిడ్జి నిర్మాణం..

ఇదిలా ఉండగా ఈ బ్రిడ్జి నిర్మాణం జాప్యం కారణంగా కార్పొరేటర్లపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. స్థానికంగా ఈ బ్రిడ్జి ఇద్దరు కార్పొరేటర్లకు చెందింది కావడంతో ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఎన్. జగదీష్‌గౌడ్, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ శ్రీదేవిలు పలుమార్లు మంత్రులను, ఎంపీలను, ఎమ్మెల్సీలను కలుస్తూ వారికి సమస్యను విన్నవించుకున్నారు. అయితే ఇక చేసేది లేక ఎంపీ చామకూర మల్లారెడ్డి సహకారంతో సోమవారం మంత్రి కేటీఆర్‌ను కలిశారు. తమ సమస్యను వివరించారు. అయితే ఈ బ్రిడ్జికి సంబంధించి తాను ఆదేశాలు సైతం జారీ చేశానని ఇంకా ఎలాంటి సమస్యలు ఉండవని చెపుతూనే మరోసారి ఈ సమస్యపై జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డితోనూ మాట్లాడి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోనే ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ పనులు త్వరితగతిన పూర్తిచేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఈ సమస్య ఓ కొలిక్కి వచ్చినట్లుగా తెలుస్తుంది. ఇకపై త్వరితగతిన ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్లు సైతం పేర్కొంటున్నారు.


నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్

'ఉత్తమ్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి'

గౌతంనగర్ : డివిజన్ పరిధి ఉత్తమ్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న నాలాల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు తమ కాలనీలో ప్రధాన సమస్యలను కార్పొరేటర్ దృష్టి తెచ్చారు. పలు చోట్ల యూజీ ఏర్పాటు చేయాలని వారు కోరగా తప్పకుండా చేస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న, డిఈ నాగేంద్రకుమార్, ఏఈ శ్రీనివాస్, ఉత్తమ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు రోమియో, రాఘవేంద్రరావు,వెంకటేష్‌గౌడ్, శ్రీరాములు యాదవ్, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటం'

యాప్రాల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ అల్వాల్ పట్టణ కార్యదర్శి చంద్రయ్య అన్నారు. మంగళవారం యాప్రాల్‌లోని భగత్‌సింగ్‌నగర్, భూపేష్‌నగర్, యాప్రాల్ తదితర ప్రాంతాలలో ఆయన పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో స్థానిక మున్సిపల్ యంత్రాంగం విఫలమైందన్నారు. నాలుగైదు రోజులకోసారి సరఫరా చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

సమస్యలు పరిష్కరించాలని తపాలా ఉద్యోగుల ఆందోళన

మల్కాజిగిరి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామీణ డాక్‌సేవక్స్ మంగళవారం మల్కాజిగిరిలోని పోస్టాఫీసు వద్ద వినూత్నంగా నిరసన తెలిపారు. ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణ డాక్‌సేవక్స్ ఈనెల 16 నుంచి సమ్మెలో పాల్గొంటున్నారు. నో వర్క్స్ నో పేమెంట్ పద్దతిలో గత వారం రోజులుగా డాక్‌సేవక్‌లు సమ్మెలోనే పాల్గొంటూ వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. కమలేష్ చంద్రకుమార్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని, జిడిఎస్‌లకు ప్రతిరోజు 8 గంటల పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, డిల్లీ క్యాట్‌ప్రిన్సిపల్ బెంచ్, మాద్రాస్‌క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్ తీర్పు ప్రకారం జిడిఎస్‌లకు పెన్షన్‌లు మంజూరు చేయాలని, టార్గెట్ల పేరుతో జిడిఎస్‌లను ఇబ్బందులకు గురిచేయరాదని వారు డిమాండ్‌చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఎనిమిది గంటల కన్నా ఎక్కువ గంటలు తమతో పనిచేయించుకుంటున్న అధికారులు వేతన విషయంలో మాత్రం రోజుకు 5 గంటల వేతనాన్ని మాత్రమే ఇస్తున్నారని వారు వాపోయారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళనను విరమించే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ఇప్పటికైనా తమ న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. ఈ మేరకు అర్ధనగ్న ప్రదర్శనలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో పివి. లక్ష్మినారాయణ, మసూద్అహ్మద్, సిద్ది రాములు, గుండా సునీల్‌కుమార్, ఇబ్రహీం, గోపాల్, కిషన్, పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

రేపు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

అల్వాల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అల్వాల్, మల్కాజిగిరి జోన్‌లలో ఈనెల 23, 24వ తేదీలలో ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జోనల్ ఇన్‌చార్జి, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు కూడా ఈ ఆటల పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. జూనియర్, సీనియర్ విభాగాలలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ వంటిపోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 8.30 గంటలకు సూర్యనగర్‌లోని సెయింట్ ఆల్‌ఫెన్సెస్ పాఠశాలలో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఎంట్రీల కోసం ఫోన్ నెం.9948263609 ను సంప్రదించాలని ఆయన కోరారు.

'విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి'

అల్వాల్: విద్యార్థులు చిన్నప్పటి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నప్పుడే భవిష్యత్తులో మరింత రాణించగలుగుతారని లిటిల్ ఫ్లవర్ పాఠశాల చైర్మన్ సదానంద్ అన్నారు. మంగళవారం పాఠశాలలో ఇన్వెస్టిచర్ సెరమనీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటే మరింత ఉన్నత పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. తమ పాఠశాలలో చిన్నప్పటి నుండే విద్యార్థులకు అన్ని రంగాల్లో రాణించడానికి కావాల్సినటువంటి మెలకువలను నేర్పిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి కూడా కృషిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌ల లీడర్లకు బ్యాచ్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షివిలీరాయ్, లక్ష్మీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మట్టి గణపతే మహాగణపతి'

నేరేడ్‌మెట్ : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను భక్తులందరు పూజించాలని స్థానిక కార్పొరేటర్ కటికనేని శ్రీదేవి కోరారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జికె కాలనీలో మునిసిపల్ వారు పంపిన మట్టి విగ్రహాలను భక్తులకు ఆమె ముఖ్యఅతిదిగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన రంగులతో ఉన్న గణేష్ విగ్రహాలను పూజించడం వలన క్యాన్సర్ కారక రోగాలు వస్తాయన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసినపుడు రంగుల గల రసాయనాలు నీటిలో కలవకుండా నీటి కాలుష్యాన్ని పెంచుతాయని ఆమె చెప్పారు.

రోడ్డు అభివృద్ధికి యువకుల శ్రమదానం


శ్రమదానం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

అల్వాల్: అల్వాల్‌లోని కౌకూర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో అనేక మంది వాహనదారులు తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు బాగుచేయాలని పలు మార్లు స్థానికులు, జీహెచ్ఎంసీ అధికారులు కోరినప్పటికీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో స్థానిక బీజేపీ నేత తుడిమెల్ల మల్లికార్జున్ స్వయంగా ఎమ్మెల్సీ రాంచందర్‌రావును కలిసి రోడ్డును అభివృద్ధి చేయాలని కోరారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకుని తీసే ర్యాలీలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ఉత్తర మండలంజోనల్ కమీషనర్ శంకరయ్యకు రోడ్డు బాగు చేయాలని కోరారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు హుటాహుటిన రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు. వారికి తోడుగా బీజేపీ నేతలు కూడా శ్రమదానం చేసి రోడ్డును బాగు చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సందీప్ ముత్తగి, ఎస్సీ మోర్చా నాయకులు అనిల్‌సింగ్, కందికంటి యశ్వంత్, అజయ్, కుల్దీప్, గణేష్, సాజీత్ తదితరులు పాల్గొన్నారు.

'బస్‌బేలను ఏర్పాటు చేయాలి'

మల్కాజిగిరి : మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటుచేస్తున్న బస్‌బే నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, శిరీషా జితేందర్‌రెడ్డి, నాయకులు జితేందర్‌రెడ్డి, బద్దం పరుశరాంరెడ్డి, లతో పాటు జిహెచ్ఎంసీ సర్కిల్ డీసీ వేణుగోపాల్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, తదితరులు పరిశీలించారు. బస్‌బే వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, బస్ షెల్టర్‌ను కాస్త వెనుకకు ఏర్పాటుచేస్తే బస్సులు ఆగేందుకు వీలుగా ఉంటుందని సూచించారు. ఈఈ అనిల్‌రాజ్, డీఈ నాగేంద్రకుమార్, ఏఈలు శ్రీనివాస్. దివ్యజ్యోతి నాయకులు వెంకన్న, కాంగ్రెస్ నాయకుడు బి. సురేష్ యాదవ్, శంకర్‌గౌడ్, పీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాన్ని

రెండు భాగాలుగా విభజించాలి

డిండి నుంచి నీటి తరలింపును ఆపేందుకు పోరాటం

ఎత్తిపోతల పథకం అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి

కొడంగల్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించి తాగు, సాగునీటిని అందించే దిశగా పోరాటం కొనసాగించేందుకు కలిసి రావాలని ఎత్తిపోతల పథకం అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి, వామన్‌కుమార్, చిన్న తదితరులు పిలుపునిచ్చారు. మంగళవారం వారు స్థానిక ఐబీలో విలేకరులతో మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థల మార్పిడిని మార్చి 69 జీవోను అమలుపర్చగా రైతాంగానికి చేసిన నష్ట నివారణకు సాధించుకున్న ఉత్తర్వుల మేర జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఫేజ్-1గా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకం స్థలాన్ని మార్చి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్-2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేసి భూముల ముప్పును నివారించి రైతులను కాపాడాలన్నారు. పాలమూరు పథకంలో నార్లపూర్ నుంచి దిండి పేరుతో తరలించే నీటి పథకాన్ని వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. కృష్ణానది నీటిని తరలించడం అవసరమైతే శ్రీశైలం కంటే నాగార్జునసాగర్‌లో ఉంటున్న ఎక్కువ నీటిని నల్గొండకు తీసుకెళ్లాలన్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను వెంటనే పూర్తిచేయాలన్నారు. చంద్రాసాగర్ నుంచి అమ్రాబాద్ ఎత్తిపోతల, తూంపేట్ నుంచి బల్మూర్ ఎత్తిపోతల ద్వారా, నెట్టెంపాడు ద్వారా గట్టు హైలెవల్ కాల్వ చేపట్టాలని చెప్పారు. వనపర్తి జిల్లాలో నీరందని మండలాలకు సాగునీటిని అందిస్తూ ఆర్డీఎస్ ద్వారా తెలంగాణ సరిహద్దు ద్వారా 15.9 టీఎంసీల నీటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి, ఇల్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తూ అభివృద్ధి కోసం త్యాగం చేసిన రైతాంగం సర్వం కోల్పోయి వలస బాట పట్టే దుస్థితిని నివారించాలన్నారు. 2013 చట్టాన్ని అమలు చేస్తూ నిర్వాసిత గ్రామాల వారీగా సామాజిక ప్రభావ నివేదికలను విడుదల చేసి రైతులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి నీటిని వాడుకునే అవకాశం ఉన్నా నల్గొండ, ఖమ్మం జిల్లాలకు కృష్ణా నీటి వాటాను తగ్గించి చేవేళ్ల నుంచి గోదావరి నీటిని లక్ష్మీదేవపల్లికి తీసుకొచ్చే అవకాశాలను పరిశీలించాలన్నారు. ఇందుకు అన్నివర్గాల ప్రజలు కలిసి వచ్చి నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28న ప్రతి నియోజకవర్గంలో ధర్నా కార్యక్రమాలతో ప్రభుత్వానికి నివేదికలను అందించాలన్నారు. కొడంగల్-నారాయణపేట్ ప్రాంతానికి జూరాల బ్యాక్ వాటర్ నుంచి ఎత్తిపోతల ఫేజ్-1 పథకాన్ని ప్రారంభించి న్యాయం చేయాలన్నారు. సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు, జేఏసీ, టీవీవీ, అఖిలపక్షం నాయకులు రవీందర్‌గౌడ్, చంద్రప్ప, ఇందనూర్ బషీర్, కృష్ణంరాజు, కె.చంద్రప్ప, దామోదర్‌రెడ్డి, భవనప్ప, మత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పరిగి మండల పరిషత్‌లో పరిగి, కులకచర్ల, పూడూరు మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాల ద్వారా 62 మందికి రూ. 45 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధికారంలో లేకపోయినా పరిగి అభివృద్ధికి పాటుపడుతున్నానన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మురుగుకాలువల నిర్మాణాలు, తాగునీటి సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఏసీడీపీ నిధులను అన్ని గ్రామాలకు సమానంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నార్మాక్స్ మాజీ డైరెక్టర్ రాజేందర్ కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌చందర్‌రెడ్డి, ఎస్సీ జిల్లా కార్యదర్శి ఇ.కృష్ణ, పార్టీ నాయకులు బి.నారాయణరెడ్డి, మణిపాల్, వార్డు సభ్యులు అక్బర్, ఆంజనేయులు, నాయకులు చిన్న నర్సింహులు, రియాజ్, నసీయోద్దీన్, పూడూరు ఎంపీటీసీ సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, పెంటయ్య, షకీల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయం పక్కన కోటి రూపాయలతో నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్వార్టర్ నిర్మాణ పనులను పరిశీలించారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

కంటితుడుపు..

- జిల్లాలో ముసురు వర్షాలు
- మోస్తరుగా వికారాబాద్, తాండూరులో..
- అత్యల్పంగా దౌల్తాబాద్, మోమిన్‌పేట్, కొడంగల్, బొంరాస్‌పేట్, పరిగిలో..

కొడంగల్ : ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో మురిపించిన వర్షాలు ఆ తర్వాత మొఖం చాటేశాయి. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న ఆశతో రైతులు సీజన్ ప్రారంభంలోనే విత్తనాలు విత్తారు. జిల్లా వ్యాప్తంగా 1,43,207 హెక్టార్లలో కంది, పత్తి, మినుము, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తున్నారు. అందులో అత్యధికంగా 46,583 హెక్టార్లలో పత్తిని సాగుచేయగా 45,858 హెక్టార్లలో కంది పంటతో పాటు వివిధ పంటలు ఉన్నాయి. మొలకలొస్తున్న దశలో వర్షం జాడ లేకపోవడంతో ఎండు మొఖం పట్టాయి. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. రెండు రోజులుగా ఓ మోస్తరుగా కురుస్తున్న వర్షాలకు అన్నదాతల ఆనందానికి అవధుల్లేవు. శుక్ర, శనివారాల్లో జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. దీంతో పంటలకు ఈ వర్షాలు ప్రాణం పోసినట్లయింది. ఆగస్టు నెల్లో 20 రోజులు గడిచిపోయినా వర్షాల పరిస్థితిలో మార్పు రాలేదు. వర్షాకాలం మొదలైనప్పటి నుంచి ఉన్న వాతావరణమే ఇంకా జిల్లాలో కొనసాగుతోంది. వర్షాలు విస్తారంగా కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనలు ఏ మాత్రం కనిపించడం లేదు. నిత్యం ఆకాశం వైపు ఎదురు చూస్తున్న అన్నదాతలకు నిరాశే ఎదురవుతోంది. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ఆకాశంలో నీలిమబ్బులు, దట్టమైన మేఘాలు కనిపిస్తున్నా...వర్షపు చినుకుల జాడే లేదు. జిల్లాలో కొంతవరకు వికారాబాద్, తాండూరు పరిసరా ప్రాంతాల్లో వర్షపాతం నమోదు కాగా మిగతా ప్రాంతాల్లో ఎక్కడా వర్షాలు లేవు. ఇతర ప్రాంతాల్లోని మండలాల్లో చిన్నపాటి తుంపర జల్లులు మాత్రమే కురిశాయి.

ముసురు వర్షాలతో పంటలకు ప్రాణం..

జిల్లావ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన వర్షాలు పంటలకు జీవం పోశాయి. పంటలు ఏపుగా ఎదుగుతున్న దశలో 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. వర్షం ఎప్పుడు పడుతుందా అని ఎదురు చూశారు. రెండు, మూడ్రోజుల్లో వరుణుడు కరుణించని పక్షంలో పూత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న, సోయా పంటలు పనికి రాకుండా పోయేవి. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా వ్యాప్తంగా శని, ఆదివారాల్లో కురిసిన మోస్తరు వర్షాలు ఎండి పోయే దశలో ఉన్న పంటలకు ప్రాణం పోశాయి. ఫలితంగా వేలాది రూపాయలతో సాగుచేసిన పంటలపై రైతుల ఆశలు చిగురించాయి. దీంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తంమవుతోంది. జిల్లాలోని రైతులకు వర్షాకాలం సీజన్ చాలా ప్రాధాన్యమైంది. జిల్లా వ్యాప్తంగా సాగు నీటి వనరులు అంతంత మాత్రంగానే ఉండడంతో రైతులు వర్షాలపై ఆధారపడి ఈ సీజన్ పంటలతో జీవనం సాగిస్తారు. అందులో అధికంగా 1,46,583 హెక్టార్లలో పత్తి సాగవుతోంది. కంది, జొన్న, పెసర, మినుము, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు పంటల సాగుకు అనుకూలిస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో రైతులు సాగు పనులను సంబరంగా మొదలు పెట్టారు. రైతులకు విత్తనాలు, ఎరువులను వ్యవసాయ శాఖ అధికారులు సకాలంలో పంపిణీ చేయడంతో అనుకున్న సమయంలోనే విత్తనాలను విత్తారు. జూలై రెండో వారం వరకు వర్షాలు పంటలకు అనుకూలించడంతో పత్తి, సోయా, పెసర, కంది పంటలు ఏపుగా ఎదిగాయి. వివిధ పంటలు పూత దశకు చేరుకోగా, 20 రోజులుగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు లేకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజలు వర్షాలు కురవాలంటూ పూజలు, కప్ప కావిడిలు, భజనలు చేశారు. సాగునీటి సౌకర్యం ఉన్న రైతులు విద్యుత్ మోటార్లు, వ్యవసాయ బావుల ద్వారా పంటలకు నీటిని అందించారు. దీంతో పత్తి పంటలకు రెండవ విడత యూరియా, పొటాష్‌లాంటి మందులు వేసిన రైతులు ఓ మోస్తరుగా వర్షాలు కురవడంతో పంటల ఎదుగుదల, చీడ పురుగుల బెడదను నివారించడానికి 4వ విడత మందుల పిచుకారికి సిద్ధమవుతున్నారు.

సగానికి పడిపోయిన వర్షాభావ పరిస్థితులు...

ఖరీఫ్ ప్రారంభంలో ఆశించిన మేర వర్షాలు కురవడంతో రైతులు పంటలను అధికంగా సాగు చేశారు. అందులో భాగంగా జిల్లా పరిధిలో 1,43,207 హెక్టార్లలో పంటలను సాగు చేయగా అందులో ప్రధానంగా పత్తి పంట 46,583 హెక్టార్లు, కంది 43,858 హెక్టార్లు, మొక్కజొన్న 22,972 హెక్టార్లు, మినుము 4,705 హెక్టార్లు, పెసర 7వేల 35 హెక్టార్లతో పాటు తదితర పంటలను సాగు చేశారు. జూన్ మాసంలో ఆశించిన మేర జిల్లా పరిధిలో 100 మిల్లీ లీటర్ల వర్షం పడాల్సి ఉండగా 168.4 మిల్లీ లీటర్ల వర్షాపాతం నమోదైంది. జులైలో 203.8 మిల్లీ లీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా 97 మిల్లీలీటర్ల వర్షం పడింది. ఆగస్టులో 130 మిల్లీ లీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా 58.4 మిల్లీ లీటర్ల వర్షాపాతం నమోదైంది. దీంతో సగానికి సగం వర్షాభావ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పంటల ఎదుగుదల ఆగిపోయి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ప్రధానంగా ఆగస్టు మాసంలోనే అధికంగా కురవాల్సిన వర్షాలు నెల చివరికి చేరినా జాడలేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ప్రాంతంలో అతి తక్కువగా మర్పల్లి, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, కొడంగల్, తాండూర్, పరిగి, నవాబ్‌పేట్, మోమిన్‌పేట్ తదితర ప్రాంతాల్లో నమోదైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

వర్షాలు లేక పంటలకు నష్టం

గోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, వికారాబాద్



ఈ సంవత్సరం ఖరీఫ్ ప్రారంభంలో ఆశించిన మేర కంటే ఎక్కువగా వర్షాలు కురవడంతో రైతులు ఉత్సాహంతో ఎక్కువగా పంటలను సాగు చేశారు. రాను రాను వర్షాల పరిస్థితులు తగ్గిపోవడంతో సాగు చేసిన పంటలు ఎండుముఖం పట్టి ఎదుగుదల లేకపోవడంతో తీరని నష్టం వాటిల్లింది. జిల్లా పరిధిలో ఈ ఏడాది జూన్, జూలై నెలలకు సంబంధించి నమోదు కావాల్సిన వర్షాపాతం సగానికి సగం పడిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. జిల్లా పరిధిలో 1,43,207 హెక్టార్లలో పంటలను సాగుచేయగా అందులో ప్రధానంగా 46,583 హెక్టార్లలో పత్తి, 45,858 హెక్టార్లలో కంది తదితర పంటలను సాగు చేశారు. దౌల్తాబాద్, మోమిన్‌పేట్, కొడంగల్, బొంరాస్‌పేట్, పరిగి తదితర ప్రాంతాల్లో అతి తక్కువ వర్షాపాతం నమోదైంది.



పోలీసులు(ఫైల్)

తాండూరు డివిజన్‌లో

పోలీసుల బదిలీలు

40 మంది కానిస్టేబుళ్లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్ల బదిలీ

తాండూరు : తాండూరు రెవెన్యూ డివిజన్‌లో భారీగా పోలీసులను బదిలీ చేశారు. 40 మంది కానిస్టేబుళ్లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. యాలాల పోలీసుస్టేషన్ పరిధిలో 11 మంది, కరన్‌కోట్ పీఎస్ పరిధిలో 10 మంది, బషీరాబాద్ పీఎస్ పరిధిలో 6 మంది, పెద్దేముల్ పీఎస్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుళ్లను బదిలీ చేశారు. పెద్దేముల్ పోలీసు స్టేషన్ పరిధిలోని హెడ్ కానిస్టేబుళ్లు శ్రీహరి, చంద్రయ్య, యాలాల పోలీసుస్టేషన్ పరిధిలోని హెడ్ కానిస్టేబుళ్లు కృష్ణ, నర్సింహులు బదిలీ అయ్యారు. శ్రీహరి మాత్రం ఏఎస్ఐగా పదోన్నతిపై బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్లనున్నారు.



శ్రావణమాసం సందర్భంగా మండల కేంద్రంలోని హనుమాన్ వీధిలోని శ్రీవీరభద్రేశ్వరస్వామి ఆలయంలో వీరభద్రేశ్వరుడికి మహిళలు పెద్దఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

- కోట్‌పల్లి (బంట్వారం)

'మానవతావాది వెంకట్రామ్‌రెడ్డి'

వికారాబాద్ రూరల్ : రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో రాజా బహద్దుర్ వెంకటరాంరెడ్డి జయంతిని మంగళవారం స్థానిక కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు పోలీసు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, వెంకటరాంరెడ్డి గొప్ప సమాజ సేవకుడు, మానవతావాది అన్నారు. నిజాం కాలంలో హైదరాబాద్ కొత్వాల్‌గా పనిచేసాడని, పేద రెడ్డి విద్యార్థులు చదువుకోడానికి ఎన్నో విద్యాసంస్థలను స్థాపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా నాయకులు ఉపేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, వీరారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, సాయిచరణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండలంలోని చెరువులను కాళేశ్వరం జలాలతో నింపాలని వినతి

మేడ్చల్ : మేడ్చల్ మండలంలోని చెరువులను కాళేశ్వరం జలాలతో నింపాలని కోరుతూ మంగళవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లిలో జరిగిన ప్రజాభిసేకరణలో సర్పంచ్‌ల సంఘం ఫోరం మండల అధ్యక్షుడు రాజమల్లారెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు చెప్పారు. గ్రామాలలో గల చెరువులను కాళేశ్వరం జలాలతో నింపితే మరింత ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్‌కు వినతిపత్రంలో వివరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారెడ్డి నందారెడ్డి పాల్గొన్నారు.

శిధిలావస్థలో మేడ్చల్ గ్రంథాలయం

మేడ్చల్ : జిల్లా గ్రంథాలయం శిధిలావస్థకు చేరుకుంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా రంగారెడ్డి నుంచి మేడ్చల్ జిల్లాగా ఏర్పడినప్పటికీ గ్రంథాలయాలను మాత్రం అధికారికంగా విభజించలేదు. దీంతో వికారాబాద్ గ్రంథాలయం కేంద్రంగానే మేడ్చల్ గ్రంథాలయం పరిపాలన సాగుతున్నది. మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను ప్రభుత్వం నియమించినప్పటికీ ఇంకా అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు విడుదల చేయలేదు. ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలై మేడ్చల్‌లోని గ్రంథాలయం జిల్లా గ్రంథాలయంగా ఏర్పడితే నూతన భవనం నిర్మించాల్సి వస్తుంది. మేడ్చల్ పట్టణం హౌసింగ్ బోర్డు నుంచి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో పోలీస్‌క్వార్టర్స్‌కు ఎదురుగా ఉన్న గ్రంథాలయం శిధిలావస్థలోకి చేరుకోవడంతో పాఠకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. 1959లో మేడ్చల్, వికారాబాద్ గ్రంథాలయాలను ఒకే రోజు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇక్కడే కొనసాగుతున్న మేడ్చల్ గ్రంథాలయం ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుంది. గ్రంథాలయంలో దినపత్రికలు ఏర్పాటు చేసి గది పై కప్పు పెచ్చులు ఊడిపోతూ ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు పడుతుందోనని పాఠకులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయంలో సరిపోను ర్యాక్‌లు కూడా లేవు.


గ్రంథాలయం


పెచ్చులూడుతున్న గ్రంథాలయం పైకప్పు

ప్రతి రోజు ఈ గ్రంథాలయానికి దినపత్రికలతో పాటు వివిధ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. కాగా మేడ్చల్ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయంగా ప్రభుత్వం ప్రకటించింది. ఒక కార్యదర్శిని కూడా నియమించింది. జిల్లా గ్రంథాలయంగా పూర్తిస్థాయిలో ఏర్పాటైతే దీనిపరిధిలో 17 గ్రంథాలయాలు ఉంటాయి. ప్రస్తుతం ఓ కార్యదర్శి, గ్రంథ పాలకురాలు, స్వీపర్ విధులు నిర్వహిస్తున్నారు. శిధిలావస్థలోకి చేరిన మేడ్చల్ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలని పాఠకులు కోరుతున్నారు. గ్రంథాలయం చుట్టూ ఆహ్లాదకరమైన పార్కు ఉండటంతో సాయంత్రం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు సేదతీరేందుకు అవకాశం ఉంది.

మేడ్చల్ జిల్లాగా ఏర్పాటైయినప్పటికీ మేడ్చల్ లో జిల్లా కార్యాలయాలు మాత్రం ఏర్పాటు చేయకపోవడంతో స్థానిక ప్రజల నుంచి పెద్దఎత్తున నిరసనలు వెలువడుతున్నాయి. కనీసం జిల్లా గ్రంథాలయమైనా మేడ్చల్‌లో ఏర్పాటుచేసి అన్నివిధాల అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మట్టి గణపతే మహాగణపతి

ఎన్‌జీసీ జిల్లా ప్రాజెక్టు అధికారి రాధిక


మట్టి గణపతులను తయారు చేస్తున్న చిన్నారులు

మేడ్చల్ రూరల్ : మట్టి గణపతే మహాగణపతి... అని గుర్తించాలని ఎన్‌జీసీ జిల్లా ప్రాజెక్టు అధికారి రాధిక అన్నారు. మట్టి గణపతలుపై మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యానిలయంలో మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కృత్రిమ రసాయనాల రంగులతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. కాల్షియం, సల్ఫేట్ పర్రిక్ ఆక్సైడ్, కోబాల్ట్ ఆక్సైడ్, క్రోమియం వంటి రసాయానాలతో తయారు చేసిన విగ్రహాలు నీటిలోని జలచరాలకు హాని చేస్తాయని, భూమిలోని సారం తగ్గిపోతుందని వివరించారు. మట్టి ప్రతిమలను వినియోగిస్తే ఇలాంటి నష్టాలు ఉండవని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో సహజ రంగుల పువ్వులు, ఆకులు, బెరడ నుంచి తయారు చేసి సహజ రంగులను విద్యార్థులకు పరిచయం చేసి విద్యార్థులకు అవి వాడాలని సూచించారు. గణపతి పర్యావరణ పండుగ, పూజకు ఉపయోగించే పత్రి, వాటి ఔషద గుణాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్‌రాజు, ఎంఈవో శ్రీధర్, జడ్పీహెచ్‌ఎస్ గౌడవెల్లి, కృష్ణవేణి టాలెంట్, శ్రీచైతన్య, నాగార్జున టాలెంట్, చాణక్య విజన్, న్యూలిటిల్ లిల్లీ, సైబరేజ్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ


మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మేడ్చల్ నగరపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆటోలో మట్టితో తయారు చేసిన గణపతులను నగర పంచాయతీ సిబ్బంది కాలనీల్లో తిరుగుతూ పంపిణీ చేశారు. నగర పంచాయతీలో కాలుష్య నివారణకు అందరూ మట్టి గణపతులనే పూజించాలని ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది కోరారు. కార్యక్రమంలో వెంకటగోపాల్, సుధాకర్‌రెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు.



మేడ్చల్ మండలం రాజబొల్లారం గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 40 వేల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశం నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. -మేడ్చల్ రూరల్

పిల్లలకు రూబెల్లా టీకాలు వేయించాలి : సర్పంచ్

శామీర్‌పేట రూరల్ : తట్టు, పొంగు వ్యాధుల నివారణకు రూబెల్లా టీకాలు వేయించాలని తుర్కపల్లి గ్రామ సర్పంచ్ నీరుడు క్రిష్ణ అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో 10 నెలల నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న రూబెల్లా టీకాలను వేయించుకోవాలని ఆయన తల్లి దండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జహంగీర్, ఎఎన్‌ఎం లలిత, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, విజయలక్ష్మి, సుజాత, లావణ్య, ఆశ కార్యకర్తలు జ్యోతి, సంతోష తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ

శామీర్‌పేట రూరల్ : ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఆండ్ మార్కెటింగ్‌మిషన్(ఈజీఎమ్‌ఎమ్) ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు శిక్షణ, ఇచ్చి ఉపాది కల్పిస్తున్నారని అలియాబాద్ సర్పంచ్ గౌరికుమారి అన్నారు. అలియాబాద్ గ్రామ పంచాయతీలో గ్రామీణాభివృద్ధి సంస్థ మేడ్చల్, మల్కాజ్‌గిరి వారు సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 18 నుంచి 26 సంవత్సరాల లోపు యువతి, యువకులు పదో తరగతి ఉత్తీర్ణత పొందిన వారికి రెడ్ క్రాస్ ఫినిషింగ్ పాఠశాల హైదరాబాద్‌లో ఉచిత శిక్షణను ఇస్తున్నట్టు చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, యూనిఫాం వసతి సదుపాయాలు కల్పిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట వైస్ ఎంపీపీ హృదయ్ కుమార్, వెంకటేష్, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ పట్టణంలో లంబాడ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న గిరిజన మహాసభ వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఎంపీ మల్లారెడ్డి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ నెల 31న ఎల్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఎస్టీ హాస్టల్ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్ భూమి పూజ కార్యక్రమం అనంతరం మేడ్చల్ కోర్టు రోడ్డులో గిరిజన మహాసభను చేపడుతున్నట్లు ఎల్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధన్‌రాజ్‌నాయక్ తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో గిరిజన నేతలు శంకర్‌నాయక్, చంద్రశేఖర్‌నాయక్, సురేష్‌నాయక్, ఆకాష్‌నాయక్, రాజునాయక్‌లు పాల్గొన్నారు.


గిరిజన మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ మల్లారెడ్డి తదితరులు

టీఎస్ ఆర్టీసీ ఈయూ ఒక రోజు రిలే నిరాహార దీక్ష

మేడ్చల్ : టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మేడ్చల్ ఆర్టీసీ డిపోలో కార్మికులు ఒక రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఏప్రిల్ ఒకటి నుంచి రావాల్సిన పే స్కేలు వెంటనే అమలు చేయాలనీ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలనీ, అద్దె బస్సులను రద్దుచేసి ఆర్టీసీ బస్సులను పెంచాలని, అన్ని ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని, మహిళా కండక్టర్లకు రాత్రిపూట 9 గంటల లోపు పూర్తయ్యే డ్యూటీలు వేయాలని వీటితో పాటు జోనల్ సీనియారిటీ ప్రకారం డ్యూటీలు వేయాలని, డీఎం పక్షపాత ధోరణ మానుకోవాలని, అక్రమ ఓడీలు రద్దు చేయాలని ఈ సందర్భంగా రిలేదీక్షలో పాల్గొన్న కార్మికులు డిమాండ్ చేశారు. దీక్షలో ఈయూ అధ్యక్షుడు ఎండీ సాదిక్‌పాషా, వర్కింగ్ అధ్యక్షుడు జి.హరిశంకర్, డిపో సెక్రటరీ ఎస్.వేణుగోపాల్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు ఎన్.ఆర్.రెడ్డి, పి.నారాయణ, ఎం.వి.రావు, బి.ఎల్.రావు, రాము, ఎన్.రమేష్, సాయిలు, రఘువీర్, యూసపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కాగా రిలేనిరాహారదీక్షలో పాల్గొన్న ఈయూ కార్మికులకు సీపీఐ నాయకుల సంఘీభావం తెలిపారు. సీపీఐ జిల్లా సెక్రటరీ జి.ఐలయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.


రిలేనిరాహారదీక్ష చేపడుతున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాలంటే...
అబ్దుల్ సలామ్, సీవో 9985410938
అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు
ఎం. రామకృష్ణ 9985410906
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా!
రవి కిరణ్ 9985433381

ఏకాభిప్రాయం

జిల్లా సస్యశ్యామలం అవుతుంటే అభ్యంతరాలను చెప్పలేం

కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణం'పై ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శామీర్‌పేట : కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆయకట్టు రైతులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లోని పలు చెరువుల్లోకి కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి సాగు నీటిని మళ్లించేందుకు మంగళవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ సభను నిర్వహించారు. ఈ సభకు మేడ్చల్, శామీర్‌పేట మండలాల్లోని తుర్కపల్లి, మురహరిపల్లి, యాడారం, లాల్‌గడిమలక్‌పేట, ఘణపూర్, రాజబొల్లారం, అక్కర్జాపేట, పూడూరు గ్రామాలకు చెందిన దాదాపు వెయ్యి మంది పాల్గొన్నారు. రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు తమతమ అభిప్రాయాలను తెలియపరిచారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం గొప్పవరమని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో ఇరు మండలాల్లోని చెరువులన్నీ నీటీతో నింపడం వల్ల వ్యవసాయ పరంగా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా నిర్మించి ఈ ప్రాంతంలో సాగునీరు గలగల పారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి తామంతా సహకరిస్తామని, భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారాన్ని చెల్లించాలని కోరారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ కింద భూనిర్వాసితులకు చెల్లించిన విధంగానే మార్కెట్ రేటుకు అనుగుణంగా ఇవ్వాలని రైతులు కోరారు. రైతులు భూములు నష్టపోకుండా అటవీ, ప్రభుత్వ భూముల నుంచి కాలువలు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. భూమి నష్టపోయిన రైతులకు భూమితో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. సాగునీటితో చెరువులు నింపడం వల్ల మత్స్య, పాడి పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని, రైతులు రెండు పంటలు వేసేందుకు వీలు కలుగుతుందన్నారు. పరిహారం చెల్లింపుల్లో అవకతవకలు జరుగకుండా, భూమికి భూమి ఇచ్చే విధంగా చూడాలని కోరారు.

ప్రాజెక్ట్ స్వరూపం..

దాదాపు 60ఏళ్లుగా ఆశగా ఎదురు చూస్తున్న చిరకాల స్వప్నం, సాగునీటి ప్రాజెక్ట్ కల నెరవేరడం గర్వకారణమని రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ ద్వారా శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లోని చెరువులను నీటితో నింపి ఆయకట్టుకు సాగునీరును అందిచేందుకు ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక సర్వేను చేసేందుకు గోదావరి ప్రాణహిత నదుల సంగమ కేంద్రం దిగువన కాళేశ్వరం వద్ద మేడిగడ్డ వద్ద ఒక ఆనకట్టను నిర్మించనున్నారు. అక్కడి నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసి ఎత్తిపోతల ద్వారా సాగునీటిని మళ్లించుటకు రెండు ఆనకట్టలను నిర్మించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. అక్కడి నుంచి ఈ ప్రాజెక్ట్‌ను ఏడు లింకులుగా విభజించి సిద్దిపేట జిల్లాలోని మర్కుక్కు మండలంలో గల పాములపర్తి గ్రామపరిధిలో 15టిఎంసీల నీటి సామర్థ్యం కలిగిన కొండ పోచమ్మ సాగర్ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అక్కడి నుంచి మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లోని పలు చెరువులను కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ ద్వారా నింపేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కొండపోచమ్మసాగర్ కుడి మెయిన్ కాలువ నుంచి లింకు కెనాల్ ద్వారా శామీర్‌పేట పెద్ద చెరువులోకి నీటిని మళ్లించనున్నారు. ఈ రెండు మండలాల పరిధిలో 12. 856 కిమీ పొడవున కెనాల్‌ను ఏర్పాటు చేసి 21,260 ఎకరాల్లో ఆయకట్టుకు సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందులో శామీర్‌పేట మండల పరిదిలో 19,110 ఎకరాల్లో, మేడ్చల్ మండల పరిధిలో 2150 ఎకరాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగునీటిని అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. శామీర్‌పేట లింకు కెనాల్ ద్వారా శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి పరిధిలోని చెరువులను నింపి 2386 ఎకరాల ఆయకట్టుకు, మురహరిపల్లి పరిధిలో వెయ్యి ఎకరాల్లో, యాడారం గ్రామపరిధిలో 3202 ఎకరాల్లో, లాల్‌గడిమలక్‌పేట గ్రామపరిధిలో 1984 ఎకరాల్లో, మేడ్చల్ మండలంలోని ఘణపూర్ పరిధిలో 2957 ఎకరాల్లో, రాజబొల్లారం పరిధిలో 572 ఎకరాల్లో, పూడూర్ పరిధిలో 755 ఎకరాల్లో ఆయకట్టుకు సాగునీటిని అందిచేందుకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు చేసింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ ఈ వేణు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ రమణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రతినిధి కవిత, స్థానిక ప్రజాప్రతినిధులు బాస్కర్‌యాదవ్, ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, జడ్పీటీసీలు, బాలేష్, శైలజ, వేణుగోపాల్‌రెడ్డి, జహంగీర్, సత్యనారాయణ, రైతులు శ్రీధర్‌రెడ్డి, పెంటారెడ్డి, మల్లేష్, ఆంజనేయులు, యాదగిరి, రాములు, వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరనున్న కల

నర్సింహారెడ్డి, ఆదర్శరైతు, నాగిశెట్టిపల్లి



ఎన్నో ఏళ్ల కల నేడు సాకారం అవుతుంది. రైతులకు కరువు దూరమవుతున్నందుకు సంతోషంగా ఉంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలి.

పోరాటాల ఫలితంగానే ప్రాజెక్టు

రవీందర్‌రెడ్డి, ప్రాణహిత ప్రాజెక్టు జేఏసీ చైర్మన్



ప్రాణహిత ప్రాజెక్టుతో గోదావరి నీటికై ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం. పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తుంది. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.

న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి

రామచంద్రారెడ్డి, రైతు, తుర్కపల్లి



ఈ ప్రాజెక్టుతో రైతులకు సాగునీటికి శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ ప్రాజెక్టుకు ఎటువంటి అభ్యంతరాలు చెప్పనవసరం లేదు. ఈ ప్రాజెక్టు ద్వారా మండలంలోని అన్ని చెరువులను నీటితో నింపాలి.

ప్రాజెక్టు రావటం రైతులకు వరం

చంద్రశేఖర్, శామీర్‌పేట ఎంపీపీ



శామీర్‌పేట మండలానికి కాళేశ్వరం ప్రాజెక్టును మళ్ళించడం ఈ ప్రాంత రైతులు చేసుకున్న పుణ్యం. ఈ ప్రాజెక్టుతో మండలానికి మహర్దశ పట్టనుంది. రైతులకు కరువు నివారణ జరుగుతుంది.

భర్తీ కాని 'గురుకుల' సీట్లు

● ప్రారంభమై మూడు నెలలు కావొస్తోంది ● 73 మంది ముస్లిం బాలికల సీట్లు ఖాళీ

● సీట్లు భర్తీ చేయడంలో అధికారులు విఫలం



ఫలహారం కోసం కూర్చున్న విద్యార్థినిలు

ఘట్‌కేసర్ రూరల్: ముస్లింలు విద్యాపరంగా రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మైనారిటీ గురుకుల పాఠశాలను ప్రారంభించింది. వారికి నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల పాఠశాలలు స్థాపించింది. ఈ యేడాది జూన్ 12న మండలంలోని ఏదులాబాద్‌లో మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించినప్పటికి ఆశించిన స్థాయిలో మాత్రం విద్యార్థినులు చేరలేదు. అధికారుల అలసత్వం, సరైన ప్రచారం లేకపోడం వల్లే మైనారిటీ పాఠశాలలో బాలికలు చేరలేదనే విమర్శలు ఉన్నాయి. మండలం నుంచే కాకుండా మేడ్చల్ జిల్లాలోని ఇతర మండలాల నుంచి విద్యార్థినులు చేరే అవకాశం ఉంది. 5, 6, 7వ తరగతులు మాత్రమే ఇక్కడ నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 240 సీట్లకు గాను ప్రస్తుతానికి 177 మంది విద్యార్థినులు మాత్రమే చేరారు. ఇందులో మైనారిటీలకు 75 శాతం, ఇతరులకు 25 శాతం విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది. మైనారిటీ కోటాలో ముస్లీంలకు 51, క్రైస్తవులకు ఐదు, జైన్‌లకు ఒకటి, బుద్ధిష్టులకు ఒకటి, పార్శియలకు ఒకటి, సిక్కులకు ఒక సీట్లు ఉంటాయి. ఇతరులలో ఎస్సీలకు ఐదు, ఎస్టీలకు ఐదు, బీసీలకు 10, ఓసీలకు రెండు సీట్లు కేటాయించారు. ప్రతి తరగతిలో 80 సీట్లు భర్తీ కావాల్సి ఉంది. అందులో భాగంగా అయిదవ తరగతిలో 80 మందికి 65 మంది, ఆరవ తరగతిలో 80 మందికి 48 మంది, ఏడవ తరగతిలో 80 మందికి 61 మంది మాత్రమే చేరారు. ఇందులో ఇతర కోటాలో అందరు చేరారు కాని, చేరని వారిలో ఉన్న 73 మంది విద్యార్థినిలు ముస్లీం కోటాలోని వారే. ఇప్పటి వరకు దాదాపు మూడు నెలల కావొస్తున్నా ముస్లీం కోటాలో మాత్రం సీట్లు మిగిలే ఉన్నాయి. గ్రామాలలో తిరిగి ప్రచారం చేపట్టాల్సిన అధికారులు నామమాత్రపు చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యంగా ఉర్దూ మీడియంతో పాటు ఆర్ట్స్ అయిండ్ క్రాఫ్ట్స్ ఉపాధ్యాయురాళ్ళ పోస్టులు ఖాళీగా ఉండగా మిగతా ఉపాధ్యాయులు సరిపోను ఉన్నారు. విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఒక స్టాఫ్ నర్సు నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. అంతేకాకుండా పిల్లలకు ఎక్కువ ఇబ్బంది కలిగితే ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుంటారు. భోజనం విషయంలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం ఫలహారం, రాత్రికి భోజనం. ఆదివారం చికెన్ బిర్యాని పెట్టినా విద్యార్థినులను చేర్పించడంలో అధికారులు విఫలం అయ్యారనే చెప్పొచ్చు.

ఈ నెల చివరికి సీట్లు భర్తీ చేయిస్తాం

గంగయ్య యాదవ్, ప్రిన్సిపాల్, మైనారిటీ గురుకుల పాఠశాల



ఇప్పటి వరకు చాల వరకు సీట్లు భర్తీ చేశాము. ఇంకా 73 మంది ముస్లీం విద్యార్థినిలు రావాల్సి ఉంది. గ్రామాలకు వెళ్ళి ఇంటింటికి ప్రచారం చేస్తున్నాం. ముస్లీం జనాభా ఉన్న గ్రామాలైన అవుశాపూర్, నారపల్లి, ఘట్‌కేసర్, మేడిపల్లి మండలంలోని ఫీర్జాదీగూడలలో ప్రచారం చేశాం.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

సంరక్షణకు, జియోట్యాగింగ్‌కు చర్యలు

గ్రామ సభల్లో మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్

కీసర రూరల్ : మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం సచివాలయం నుంచి హరితహారంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రజత్‌కుమార్ మాట్లాడుతూ హరితహారంను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని, ముఖ్యమంత్రితో పాటు, ఉన్నతాధికారులు హరితహారంపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. హరితహారంపై గ్రామసభల్లో విస్తృత ప్రచారం చేయడంతో పాటు మొక్కల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించి గ్రీన్‌బ్రిగేడ్‌లను నియమించాలని సూచించారు. జిల్లాలో మొక్కలు నాటే ప్రక్రియను వేగవంతం చేసి, వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జియోట్యాగింగ్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణపై కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

కలెక్టర్ యం.వి.రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 40లక్షల లక్ష్యానికి ఇప్పటివరకు 22లక్షల మొక్కలు నాటి అందులో 73శాతం జియోట్యాగింగ్ చేశామని తెలిపారు. మిషన్ ద్వారా చేపట్టిన గుంతల తవ్వకాలకు, మిగతా వాటికి ఈజీఎస్ చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ పరిధిలోని మెగా సైట్లల్లో మొక్కలు నాటేందుకు హెచ్‌ఎండీఏకు సూచించాలని కోరారు. నగరానికి చుట్టు పక్కల జిల్లా ఉన్నందున గుంతల తవ్వకం, ట్రీగార్డులకు నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి కృష్ణ, డీపీవో సురేష్‌మోహన్, డీఆర్‌డీఓ కౌటిల్య, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ యం.వి.రెడ్డి, డీఎఫ్‌వో కృష్ణ, డీపీవో సురేష్ మోహన్, డీఆర్‌డీవో కౌటిల్యా

అధికారులు సమన్వయంతో
ముందుకు సాగాలి : డీఆర్డీవో పీడీ


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ ప్రశాంత్ కుమార్

ఆమనగల్లు: ప్రభుత్వ పథకాల లక్ష్యాల పూర్తికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని డీఆర్డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన సూచించారు. అసంపూర్తి పనుల పూర్తికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ప్రధానంగా హరితహారం పథకంపై సమావేశంలో చర్చించారు. అన్ని గ్రామాలలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి వాటిని నాటేలా చూడాలని మండల అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమంలో మహిళలు, రైతులు, యువజన సంఘాల సభ్యులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో వచ్చే వారం లోపు 25 వేల వరకు మొక్కలు నాటేట్టు చూడాలని ప్రశాంత్ కుమార్ సూచించారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునేటట్లు చూడాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాలలో తాగునీటి పైపులైన్ల లీకేజిలను సరిచేసి అంటు వ్యాధులు ప్రబలకుండ చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకట్రాములు, డీఈ తిరుపతి రెడ్డి, ఈవోపీఆర్డీ అనురాధ, సడీపీవో సుగుణ, ఏఈలు రమేశ్ గౌడ్, కృష్ణయ్య, సృజన, ఎమ్ఈవో రామేశ్వర్‌రెడ్డి, ఏపీవో మాధవరెడ్డి, ఏపీఎమ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులను
ప్రశాంతంగా పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

పేట్‌బషీరాబాద్: గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా పూర్తిచేసేందుకు పోలీసు యంత్రాంగం కృషి చేయాలని ఏసీపీ ఏ.శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం ఏసీపీ పరిధిలోని దుండిగల్, శామీర్‌పేట్, మేడ్చల్, అల్వాల్, పేట్‌బషీరాబాద్, పోలీసులు, గ్రామాల సర్పంచ్‌లు, మండపాల నిర్వాహకులతో సూర్య కన్వెన్షన్‌లో ఏసీపీ ఏ.శ్రీనివాస్‌రావు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యేటా గణేష్ నిమజ్జనం సందర్భంగా జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రతి సారి కొత్తగానే పని చేయవలసి ఉంటుందన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. నవరాత్రులతో పాటు బక్రీద్ పండుగ వచ్చినందున ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సున్నితమైన, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో అనునిత్యం నిఘాను ఉంచాలని సూచించారు. ప్రతి కమిటీ యొక్క ఆర్గనైజర్ వినాయక విగ్రహం ప్రతిష్ఠించిన స్థలం ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని చూసుకోవాలన్నారు. వినాయకున్ని ప్రతిష్ఠించిన మండపం వద్ద 24గంటలు ఒకరు లేక ఇద్దరి వ్యక్తుల పరిశీలనలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మండపానికి దూరంగా వాహనాలను నిలుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద సరిపోను లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మండపాల నిర్వాహకులకు సూచనలు, సలహాలు చేయాలన్నారు. నిమజ్జనం రోజున ఊరేగింపులో క్యూలైన్ పాటించే విధంగా చూడాలన్నారు. వినాయక శోభా యాత్ర జరుగు సమయంలో మజీద్‌ల వద్ద, దర్గాల వద్ద, ఇతర మతస్తులకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. యాత్రలో డీజే సిస్టంను ఉపయోగించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సీఐ శంకరయ్య, శామీర్‌పేట్ సీఐ భాస్కర్‌రెడ్డి, అల్వాల్ సీఐ శ్రీకాంత్‌గౌడ్, మేడ్చల్ సీఐ వెంకటరెడ్డి, పేట్‌బషీరాబాద్ సీఐ రవిచంద్ర, సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆసరా అవస్థలు

మొయినాబాద్: జిల్లాలో ఆసారా పింఛన్ల కోసం ఎదురు చూపులు మొదలయ్యాయి. ప్రతి నెల రెండో వారంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారుల్లో చాల మందికి నేటి వరకు పింఛన్ డబ్బులు అందలేదు. అందుకు గ్రామీణ తపాలా సేవకులు (డాక్ సేవకులు) చేపడుతున్న సమ్మే కారణం. తపాల సేవకుల నిరవధిక సమ్మె కారణంగా జిల్లాలో వృద్ధులు, వితంతువు, వికలాంగులు తదితరులకు అందాల్సిన పింఛన్లు ఆగిపోయాయి. లబ్ధిదారుకు ఇప్పట్లో పింఛన్లు అందే సూచనలు కనిపించడం లేదు. ఈ నెల 16 నుంచి సమ్మె చేస్తున్న తపాలా సేవకులు వారి సమస్యలు పరిష్కరించే వరకు విధుల్లో చేరే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో ఈ నెలాకరుకైనా పింఛన్లు అందుతాయో లేదోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రంగారెడ్డి జిల్లాలో 1,70, 124 మంది లబ్ధిదారులకు ప్రతి నెల పింఛన్లు అందజేస్తున్నారు. వీరిలో 1,22,898 మంది లబ్ధిదారులకు పోస్టాఫీసుల ద్వారా, 47,226 మందికి బ్యాంకుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. జూన్ నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులను ప్రభుత్వం ఈ నెల 16న విడుదల చేసింది. ఆసరా లబ్ధిదారులకు ఇవ్వాల్సిన రూ.19.54 కోట్లలో రూ.14.39 కోట్లు పోస్టాఫీసుల్లో జమ చేయగా రూ.5.16 కోట్లు బ్యాంకుల్లో జమచేశారు. ఈ డబ్బులను సంబంధిత సిబ్బంది ఆసరా పథకంలో భాగంగా పింఛన్లు పొందుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ. 1000, రూ.1500 చొప్పున పింఛన్లు అందజేస్తున్నారు. ప్రస్తుతం ఈ పింఛన్లను పోస్టాఫీసులు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నారు.

పింఛన్ల కోసం..

పంచన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం పింఛన్ డబ్బులు విడుదల చేసినా గ్రామీణ తపాలా సేవకుల సమ్మెతో అవి లబ్ధిదారలకు అందడం లేదు. జిల్లాలో అత్యధిక మందికి పోస్టాఫీసుల ద్వారానే పింఛన్లు అందిస్తున్నారు. ఈ నెల 16 నుంచి తపాలా సేవకులు నివధిక సమ్మెలో ఉండటంతో లబ్ధిదారలకు ఇవ్వాల్సిన పింఛన్ డబ్బులు పోస్టాఫీసుల్లోనే నిలిచిపోయాయి. జిల్లాలో కేవలం 4 శాతం మంది లబ్ధిదారులకు మాత్రమే పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు అందినట్లు సమాచారం. బ్యాంకుల ద్వారా ఇప్పటి వరకు 40 శాతం మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకున్నారు. అయితే పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు తీసుకునే వారు మాత్రం తపాలా సిబ్బంది సమ్మె విరమించే వరకు ఆగాల్సిందే. వారు సమ్మె ఎప్పుడు విరమిస్తారు. పింఛన్లు ఎప్పుడు అందుతాయోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. తపాలా సిబ్బంది సమ్మెలో ఉన్న విషయం తెలియని చాలా మంది వృద్ధులు ఇతర ఆసరా పింఛన్ లబ్ధిదారులు ప్రతి రోజు పంచాయతీ కార్యాలయాలతో పాటు పోస్టాఫీసుల వద్ద పడిగాపులు గాస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో చాల మంది వృద్ధులు వితంతువు, వికలాంగులు ప్రతి నెల తమకు వచ్చే పింఛన్ డబ్బులతోనే కాలం వెళ్ల దీస్తున్నారు. ఈ నెల 20 తేదీ దాటినా పంఛన్ డబ్బులు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పింఛన్ దారులకు సంబంధించిన వివరాలతో పాటు బయో మెట్రిక్ మిషన్లు తపాలా సేవకుల వద్ద ఉన్నాయి. దాంతో వారు విధుల్లోకి వస్తేనే పింఛన్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా పింఛన్లు ఇచ్చే అవకాశాలు సైతం కనిపించడం లేదు.

జిల్లాలో ఆసరా పింఛన్ లబ్ధిదారులు

వృద్ధాప్యం	61518 మంది
వితంతువులు	73883 మంది
వికలాంగులు	26722 మంది
చేనేత కార్మికులు	711 మంది
గీత కార్మికులు	1905 మంది
బీడీ కార్మికులు	17 మంది
ఒంటరి మహిళలు	5368 మంది
మొత్తం :	170.124 మంది

ప్రతిరోజు పోస్టాఫీసు చుట్టూ తిరుగుతున్నాం



పింఛన్ కోసం ప్రతి రోజు పోస్టాఫీసుకు వెలుతున్నాం. పింఛన్ ఇచ్చే సార్లు సమ్మె చేస్తున్నారని చెబుతున్నారు. డబ్బులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి పింఛన్ ఇప్పించేలా చూడాలి.

-వళ్లూరి వెంకటయ్య, అప్పారెడ్డిగూడ, మొయినాబాద్ మండలం

ఎప్పుడిస్తారో తెలియడం లేదు



పింఛన్ ఎప్పుడొస్తుందో తెలియడం లేదు. ప్రతి నెల రావాల్సిన పింఛన్ కోసం వారం రోజులుగా ఎదురు చూస్తున్నాం. సంబంధిత సిబ్బందిని అడిగితే సమాధానం చెప్పడం లేదు. డబ్బులు రాకపోవడంతో మందులకు ఇబ్బందిగా ఉంది.

-చందారెడ్డి, వికలాంగుడు, సురంగల్, మొయినాబాద్ మండలం

26 నుంచి రాజీవ్ స్వగృహ ఇళ్లకు ఆన్‌లైన్ బుకింగ్!

హైదరాబాద్,ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహప్రాజెక్టు ద్వారా నిర్మించిన ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈనెల 26 నుంచి ఆన్‌లైన్ బుకింగ్‌లను ప్రారంభించనున్నారు. ముందుగా ప్రకటించినట్టుగానే కేవలం మూడు నెలల గడువును మాత్రం ఇవ్వనున్నారు. మూడు నెలల్లో ఉద్యోగులు ఇళ్ల కొనుగోలు కోసం నమోదు చేసుకోకపోతే వీటిని ఇతరులకు అమ్మాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ స్వగృహ ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నాటి నుంచే ఉద్యోగులు వాటి ధరల పట్ల కాస్త నిరాసక్తిగానే ఉన్నారు. కొంత కాలం క్రితం కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు వెళ్లి ధరల విషయంలో వెసులుబాటు కల్పించాలని కోరినా ప్రభుత్వం ససేమిరా అనడంతో ఉద్యోగులు ఏం చేయాలన్న దానిపై తర్జన భర్జన పడుతున్నారు. అయితే ఉద్యోగులు ఈ ఇళ్లను కొనుగోలు చేసేందుకు మూడు నెలల గడువు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. ఆన్‌లైన్ బుకింగ్‌కు స్పందన రాకపోతే ఇతరకు ఈ గృహాలను అమ్మే విషయాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. బండ్లగూడలో నిర్మించిన 3,719 ఇళ్లను మొదటి దశలో విక్రయించనున్నారు. పారదర్శకంగానే ఇళ్లను విక్రయించడానికి రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తరపున ఆన్‌లైన్ ప్రక్రియను ఈ నెల 26 నుంచి ప్రారంభించనున్నారు. సెక్రటేరియట్‌లో గృహ నిర్మాణశాఖ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతల మీదుగా ఆన్‌లైన్ బుకింగ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రత్యేక అప్లికేషన్‌ను అభివృద్ధి చేసింది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఫ్లాట్‌లను నిర్మించింది. ప్రస్తుతం 2750కి పైగా ఫ్లాట్‌లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. మొదటి దశలో బండ్లగూడలో 2245 ఫ్లాట్‌లను, పోచారంలో 1474 ఫ్లాట్లను రాజీవ్ స్వగృహ అధికారులు విక్రయించనున్నారు. ప్రతి ఫ్లాట్‌కు ప్రత్యేకంగా ధరను నిర్ణయించి అమ్మకాలు చేయనున్నారు. బండ్లగూడలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లకు చదరపు అడుగుకు 1900 రూపాయలుగా, సెమీ ఫినిష్ ఫ్లాట్స్‌కు 1700 రూపాయలుగా నిర్ణయించారు. అలాగే పోచారంలో నిర్మాణం పూర్తయిన ఫ్లాట్స్‌కు చదరపు అడుగుకు 1700 రూపాయలు, సెమి ఫినిష్ వాటికి 1500 రూపాయలుగా నిర్ణయించారు. ఫ్లాట్ల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి దాదాపు 545 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రీ సర్వేకు సంబంధించి రైతులతో సమావేశం

● మరోసారి సర్వే నిర్వహించి తుది రూపునిస్తామన్న ఆర్డీవో మధుకర్‌రెడ్డి


భూములకు సంబంధించిన మ్యాప్

ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా తుర్కగూడ, ఎర్రకుంటలలో ఇటీవల నిర్వహించిన భూములు రీ సర్వేకు సంబంధించి మంగళవారం తుర్కగూడ పంచాయతీ కార్యాలయంలో భూముల డ్రాఫ్ట్ మ్యాప్‌తో సమావేశమైన అధికారులు రైతులతో గ్రామ సభ నిర్వహించి అభిప్రాయాన్ని సేకరించారు. ఎర్రకుంట మ్యాప్ మాత్రమే సిద్ధమైనందున ఆదే రెవెన్యూ రైతులతో సమావేశమైనారు. డీజీపీఎస్ సర్వే ఆధారంగా ఈ నెల 12 నుండి 15 వరకు నిర్వహించిన సర్వే మ్యాప్‌ను ఇబ్రహీంపట్నం ఆర్డీవో మధుకర్‌రెడ్డి, తహసీల్దారు కె.వెంకటరెడ్డిలు రైతుల ముందుంచి వివరాలను వెల్లడించారు. ఎర్రకుంట రెవెన్యూలో 129 ఎకరాల్లో రైతు వారీగా సర్వే నిర్వహించగా పలువురు రైతులకు సంబంధించి భూముల్లో పొజిషన్లో గుంటల్లో తేడాలు రావడంతో రైతులు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. రైతులు చూపిన హద్దుల ఆధారంగానే ఈ సర్వే నిర్వహించినప్పటికీ ఈ తేడాలు రావడానికి గల కారణాలను ఆర్డీవో మధుకర్‌రెడ్డి రైతులకు చెప్పారు. గతంలో 1936 ప్రాంతంలో నైజాం సర్కారు కాలంలో గొలుసులతో ఈ సర్వే నిర్వహించడం జరిగిందని తదనంతరం భూముల క్రయ విక్రయాలు, రోడ్డు ఇతరత్రా సాగు సమయంలో హద్దులు అటు ఇటుగా మారడం లాంటివి చోటు చేసుకున్నాయని ఆయన రైతులకు వివరించారు. ఈ తేడాలకు సంబంధించి మరోసారి సర్వే నిర్వహించి తుది రూపు నిస్తామని ఆయన చెప్పారు. ఈ సర్వే సమయంలో కొందరు రైతులు లేకపోవడంతో హద్దుల్లో కొన్ని తేడాలు వచ్చాయని ఇది తుది నిర్ణయం కాదని మరోసారి రైతు వారీగా సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఇక్కడ పూర్తి స్థాయిలో భూ విస్తీర్ణంలో మార్పు లేదని రైతు వారీగా హద్దుల్లోనే తేడాలు ఉన్నందున రైతులు కూడా సహకరించినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. దీనికి ఎక్కువ శాతం రైతులు అంగీకారం తెలిపారు. ఈ విసయమై ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ రైతుల అభిప్రాయం కూడా కలెక్టర్‌కు నివేదిస్తామని బుధవారం సీఎం కేసీఆర్‌తో ఈ సర్వేకు సంబంధించి హై లెవల్ కమిటీ సమావేశమై దీనిపై చర్చిస్తుందని చెప్పారు. గుంటల్లో తేడాలు వస్తున్న విషయం రైతులుకూడా ఆకలింపు చేసుకున్నారని ఒకటి రెండు దపాల్లో రైతులతో సమావేశమై తుది రూపు నిస్తామని అన్నారు. ఈ సమావేశంలో వీఆర్వో మల్లారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

'నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం'

కీసర: నేడు బుధవారం మండల పరిధిలోని నాగారం, రాంపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 11 కేవి విద్యుత్ మరమ్మతు కారణంగా నాగారం గ్రామంలోని శిల్పనగర్, బాపురెడ్డి నగర్, సత్యనారాయణ కాలనీ, ఓంసాయి నగర్, ఆర్‌టిసి కాలనీ, ఆర్‌ఎల్ నగర్‌లలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

నరసింహస్వామి సేవలో బాబుమోహన్


ఎమ్మెల్యే బాబు మోహన్‌కు శాలువ కప్పి సన్మానిస్తున్న ఆలయ ఛైర్మన్ లక్ష్మీనారాయణ

కీసర: సంకల్ప సిద్దిగా పేరుగాంచిన శ్రీ చీర్యాల్ లక్ష్మీనరసింహ్మాస్వామి వారిని ఆంధోల్ ఎమ్మెల్యే బాబు మోహన్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలుకగా, బాబు మోహన్ గర్భాలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ అర్ధ మండపంలో ఆలయ ఛైర్మన్ బాబు మోహన్‌కు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రాములు ఇచ్చి ఆశీర్వచనలు అందజేశారు.

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె బాట



ఘట్‌కేసర్‌లో మూసి ఉన్న యూనియన్ బ్యాంక్

ఘట్‌కేసర్: బ్యాంక్‌ల ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి సమ్మెబాట పట్టడంతో మంగళవారం బ్యాంక్‌లు తెరువలేదు. దీంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఏటీఎంలలో కూడా డబ్బులు లేకపోవడంతో జనాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఏటీఎం తప్ప ఏ ఒక్క ఏటీఎంలోనూ డబ్బులు లేవు.

మండల రెడ్డి సంఘం

అడహక్ కమిటీ ఏర్పాటు


అడహక్ కమిటీ నూతన సభ్యులు

కీసర: కీసర మండల రెడ్డి సంఘం అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆదివారం మండల కేంద్రం కీసరలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ సంఘం సభ్యుల ఎన్నికల్లో భాగంగా మంగళవారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, కన్వీనర్‌గా విజయ్‌రెడ్డి, కో-కన్వీనర్లు కొండల్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

బోడుప్పల్: అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మురళీధర్ పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ ఎదుట ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భోజన విరామ సమయంలో ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించారు.

కొరవడిన పరిశుభ్రత

- పొంగి పొర్లుతున్న మ్యాన్‌హోల్స్
- వ్యాధులు ప్రబలుతాయేమోనని భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


ఫకీర్‌టెక్యా తండాలో రోడ్లపై పారుతున్న మురుగు


నిండిపోయిన మ్యాన్‌హోల్

ఘట్‌కేసర్: ప్రభుత్వం పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా ఘట్‌కేసర్ మండలంలో మాత్రం అధికారులు అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అదో గిరిజన తండా అక్కడ ఎక్కడ చూసిన అపరిశుభ్రత, మురికి చెత్తచెదారంతో జనాలు సతమతమవుతున్నారు. మండలంలోని ఘణాపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఫకీర్‌టెక్యాలో పారిశుధ్యం కొరవడింది. నెలల గడుస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా గ్రామంలోని మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతు సిమెంటు రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తోంది. దీంతో తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నా ప్రజా ప్రతినిధులుగాని అధికారులుగాని అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శికి, బిల్‌కలెక్టర్‌కు, సర్పంచ్‌కు పలు మార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం పట్ల ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీలు పొంగిపోర్లడం ఆ మురుగునీటిలో నుంచే తాగునీటి పైపులైను ఉండటంతో తాగునీరు కలుషితమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఆరువందల పైచిలుకు జనాభా ఉన్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పరిసరాలను శుభ్రం చేసిన పాపాన పోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన మూఢావత్ కమల కుటుంబానికి మరుగుదొడ్డి లేకపోవడంతో మరుగుదొడ్డి నిర్మాణం కోసం గుంతలు తీయించి రింగులు వేసి రెండు నెలల కావస్తున్న ఇప్పటి వరకు మరుగు దొడ్డి నిర్మాణం చేపట్టలేదు. ప్రభుత్వం ఒకవైపు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పుతున్నప్పటికీ ఫకీర్‌టెక్యాలో మాత్రం పరిశుభ్రతను గాలికి వదిలేశారు. ఇకనైనా అధికారులు స్పంచింది ఆ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవడంతో పాటు పొంగిపొర్లుతున్న డ్రైనేజికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై సర్పంచ్ చిలుగూరి పావని ఫకీర్‌టెక్యా గ్రామంలో నెలకొన్న మురుగునీటి సమస్య పరిష్కారంకు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు.

తాగునీటిలో మురుగు నీరు కలుస్తుంది



గ్రామంలో సరఫరా అయ్యే తాగునీటిలో మురుగు నీరు కలుస్తోంది. దీంతో తాగునీటిని బయటి నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. మూడు నెలల నుంచి ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

-పి. సైదా, స్థానికురాలుః ఫకీర్‌టెక్యా

మురుగునీరు రోడ్లపై పారుతుంది



గ్రామంలో గత మూడు నెలలుగా మురుగు కాలువలు నిండిపోయి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుంది. మురుగునీరుతో దుర్వాసన వస్తుంది. రోగాలు వస్తాయేమోనని భయంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి

-మూఢావత్ కమల, స్థానికురాలు

మొక్కలు నాటి సంరక్షించాలి : ఎంపీడీవో


మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో కె. శోభ

ఘట్‌కేసర్ రూరల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కల్వకుంట్ల శోభ తెలిపారు. మండలంలోని వెంకటాపూర్ పంచాయతీలో ఆమె పర్యటించి హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ప్రతి పంచాయతీలో 40 వేల మొక్కలు నాటాల్సిందేనని ఆదేశించారు. లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 835లో డంపింగ్ యార్డుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డులో పూల మొక్కలతో పాటు పలు రకాల మొక్కలు నాటాలని ఆదేశించారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని వాటిని సంరక్షించినప్పుడే హరితహారం కార్యక్రమానికి సార్థకత లభిస్తోందన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపూరి కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, బిల్‌కలెక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

'మట్టి గణపతులనే పూజించాలి'


ఉమా ఎండ్లపాటి

ఘట్‌కేసర్: పర్యావరణానికి హాని కలిగించే రసాయన రంగులతో ఉన్న వినాయకులకు బదులు మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేసి పర్యారణ పరిరక్షణకు కృషి చేయాలని ఫెస్టివ్ ఫోక్స్ కల్చరల్ ఆర్ట్స్ అసోషియేషన్ ఛైర్‌పర్సన్ ఉమా ఎండ్లపాటి కోరారు. మంగళవారం ఘట్‌కేసర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అనేక మంది పోటీ పడుతూ రంగు రంగుల వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తుంటారని గుర్తు చేశారు. వినాయక విగ్రహాలకు వాడే రసాయనిక రంగులతో అనేక అనర్థాలు పొంచి ఉన్నాయని వివరించారు. రసాయనిక రంగులతో తయారు చేసినవిగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడంతో లవణాల శాతం పెరిగిపోయి నీరు కలుషితం అవడానికి ప్రధాన కారణమవుతుందన్నారు.

'విద్యార్థులు సన్మార్గంలో నడవాలి'



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేష్

ఘట్‌కేసర్ రూరల్: విద్యార్థులు సన్మార్గంలో నడిచి మంచి అలవాట్లను అలవర్చుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ వెంకటేష్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లో గల సీవీఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్ల దరికి పోవద్దని సూచించారు. క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతాయుతంగా వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి, ఫార్మసీ కళాశాల డీన్ వసుధ, డైరెక్టర్ కె. ఎస్ రావు, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ మల్లేష, శ్రీరాం, నవీన్, వాలంటీర్లు యసశ్విని, రాధిక, సౌమ్య, విజయ్‌పాల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చైల్డ్ గైడెన్స్‌లో మానసీక దివ్యాంగులకు మహేష్ గౌడ్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ కయ్యుం, బండ్లగూడ నాగేష్, ఓరుగంటి వెంకటేష్, యంపాల సుధాకర్‌రెడ్డి, మేరుగు నరేష్‌గౌడ్, నరేందర్, రహమాన్, మాటూరి రవి, జ్ఞానేశ్వర్, దుర్గారాజుగౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. -ఘట్‌కేసర్



ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాలంటే...
అబ్దుల్ సలామ్, సీవో 9985410938
అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు
ఎం. రామకృష్ణ 9985410906
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా!
మోహన్ 9948989007

పచ్చదనం పరుచుకున్న వేళ..


పాఠశాల ఆవరణలో ఏపుగా పెరుగుతున్న చెట్లు

పాఠశాల ప్రాంగణం... పచ్చని తోరణం

'హరితహారం'లో 100 మొక్కల పెంపకం

మొక్కలను దత్తత తీసుకున్న చిన్నారులు

కొందుర్గు: అదో మారుమూల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల. ఆ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయురాళ్లు విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేసి మండలంలో మంచిపేరు తీసుకువచ్చారు. వారు బదిలీపై వెళ్లడంతో ఇక్కడికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు పాత ఒరవడిని కొనసాగిస్తూ... చెట్ల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంతలో ఆకుపచ్చ ఆవరణ కోసం పసిడి పచ్చని రాష్ట్రం కోసం తెలంగాణకు హరిత హారం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటి విడత హరితహారంలో భాగంగా దాదాపు 100 మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. నాటిన ప్రతి మొక్క పెరగాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు చేయూతనివ్వడంతో విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకొని రక్షించారు. ప్రహరీ లేకపోయినా ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రమ, పట్టుదలతో ఆ పాఠశాల ప్రాంగణం పచ్చని తోరణంగా మారింది. వివరాల్లోకి వెళితే... కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన పుల్లప్పగూడలో 2000 సంవత్సరంలో 21 మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడితో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. 2002వ సంవత్సరంలో పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉషశ్రీ, అనిత అనే ఉపాధ్యాయురాళ్లు చిన్నారులకు చక్కని విద్యను అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఫలితంగా కొందుర్గు మండలంలో పుల్లప్పగూడ ప్రాథమిక పాఠశాలకు మంచిపేరు వచ్చింది. 2011లో ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిపోవడంతో ఇక్కడికి ప్రధానోపాధ్యాయులుగా శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులుగా కె. శ్యాంసుందర్‌గౌడ్ బదిలీపై వచ్చారు. వీరిద్దరు కూడా చిన్నారులకు చక్కని విద్యను అందిస్తూనే మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రారంభించారు.

మొక్కల పెంపకానికి శ్రీకారం ఇలా..

పాఠశాల ఆవరణలో మొక్కలను పెంచాలనుకున్న ఉపాధ్యాయుల ఆలోచనకు ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం స్ఫూర్తినిచ్చింది. ఇందులో భాగంగా మొదటి విడత హరితహారంలో 2015 జులై 3న ఎంపీపీ ఆవుల గాయత్రి చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. పాఠశాలలో దాదాపు వంద మొక్కలను నాటారు. నీలగిరి, వేప, సిల్వర్ ఓక్, నిమ్మ, బాదం, టేకు, కానుగ, ఆస్ట్రేలియా తుమ్మ, జామ మొక్కలతో పాటు పూల మొక్కలైన మందారం, గులాబీ తదితర మొక్కలను ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటారు.

మొక్కలను దత్తత తీసుకున్న విద్యార్థులు

పాఠశాల ప్రహరీ లేకపోవడంతో నాటిన మొక్కలను సంరక్షించడం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సవాలుగా మారింది. తాము నాటిన మొక్కలను ఎలాగైనా పెంచాలనే పట్టుదలకు ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్ వచ్చారు. దీంతో పాఠశాలలో అప్పట్లో ఉన్న 30 మంది చిన్నారులకు ఒక్కొక్కరికి 2 నుంచి 3 మొక్కలను దత్తత ఇచ్చారు. దీంతో తాము దత్తత తీసుకున్న మొక్కలను పెంచేందుకు చిన్నారులు పాఠశాలలో ఉన్న నల్లా ద్వారా వచ్చే నీటిని ఉదయం, సాయంత్రం వేళల్లో పోసేవారు. విద్యార్థులకు విద్యాబోధన చేస్తూనే మొక్కల పెంపకం గురించి ఉపాధ్యాయులిద్దరు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొక్కల పెంపకంపై విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. సెలవు దినాలలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. వేసవికాలంలో నీటి కొరత ఏర్పడడంతో విద్యార్థులు వారి ఇళ్లలో నుంచి నీరు తీసుకువచ్చి మొక్కలకు పోసేవారు. మంచి కార్యానికి ఉపాధ్యాయులు పూనుకోవడం, మొక్కలను విద్యార్థులు దత్తత తీసుకొని పెంచడం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించడంతో నాటిన మొక్కలు రెండు సంవత్సరాలుగా పెరిగి పెద్దవయ్యాయి. దీంతో పాఠశాల ఆవరణ మొత్తం పచ్చదనంతో నిండి పాఠశాల ప్రాంగణం పచ్చని శోభను సంతరించుకుంది. నీలగిరి, టేకు చెట్లతో పాటు పూలమొక్కలు ఆహ్లాదాన్ని కలిస్తుండడంతో పుల్లప్పగూడ ప్రాథమిక పాఠశాల మండలంలోని మిగతా పాఠశాలలకు ఆదర్శంగా మారింది. ఈ పాఠశాల ఆవరణలో పెరిగిన చెట్లు కనువిందుగా కనిపిస్తున్నాయి. పచ్చని చెట్లతో, రంగురంగుల పూలతో కళకళలాడుతుండడంతో పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ విద్యార్థులు పాఠశాలు నేర్చుకుంటున్నారు. పట్టుదలకు శ్రమ తోడైతే అనుకున్నది సాధ్యమేనని నిరూపించిన ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు శ్యాంసుందర్‌గౌడ్, విద్యార్థులను మండల అధికారులు, నాయకులు అభినందిస్తున్నారు.


మొక్కలను దత్తత తీసుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతిరోజు నీరు పోస్తున్నాం

కార్తీక్, 5వ తరగతి, పుల్లప్పగూడ



నేను 3వ తరగతిలో ఉన్నప్పటి నుంచి రెండు మొక్కలకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీరు పోస్తున్నా. ఆ మొక్కలు ప్రస్తుతం పెరిగి పెద్దవయ్యాయి. నాలాగే ప్రతి ఒక్కరు ఒక్క మొక్కనైనా పెంచాలి.

వర్షాలు కురుస్తాయి

వైశాలి, 5వ తరగతి



చెట్లను పెంచడం వల్ల వర్షాలు కురుస్తాయని, వాతావరణం మంచిగా ఉంటుందని మా సార్లు చెప్పారు. అందువల్ల నేను దత్తత తీసుకున్న మొక్కలకు రెండు సంవత్సరాల నుంచి నీరుపోస్తున్నాం.

అందరి సహకారంతో...

శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, పుల్లప్పగూడ



పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచాలనుకున్నాం. దీనికి నా తోటి ఉపాధ్యాయుడు శ్యాంసుందర్‌గౌడ్‌తో పాటు చిన్నారి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించారు. అందరి సహకారంతోనే మొక్కలు పెరిగి పెద్దవి అవుతున్నాయి.

ఇళ్లమధ్యే ప్లాస్టిక్ వ్యర్థాల

కొనుగోలు కేంద్రాలు


ఇళ్ల మధ్య ఉన్న కొనుగోలు కేంద్రంలో ప్లాస్టిక్ బాటిళ్లు

సేకరించిన ప్లాస్టిక్, సీసాలను ఇక్కడే అమ్ముకుంటున్న మునిసిపల్ సిబ్బంది

తీవ్ర దుర్వాసన, దోమల స్వైర విహారం

రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్న ప్రజలు

అనంతగిరి : తాగి పారేసిన సీసాలు, పేపర్లు, పాస్టిక్ వస్తువులు, తాగేసిన పాస్టిక్ గ్లాసులు కొనుగోలు చేసి మునిసిపల్ సిబ్బంది ఇళ్ల మధ్యనే నిల్వ చేస్తూ వికారాబాద్ పట్టణంలో దుర్వాసన దోమల వ్యాప్తికి గురిచేస్తున్నారు. వికారాబాద్ పట్టణంలో ఇళ్ల మధ్య ఈ తతంగం నడుస్తున్నా మునిసిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్చేంజి రోడ్డు, అదే విధంగా జిల్లా గ్రంథాలయం ఎదుట ఉన్న ఆర్ అండ్‌బి అతిథి గృహం పక్కన ఈ ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయి. నిత్యం ఖాళీ మద్యం సీసాలు, తాగి పారేసిన ప్లాస్టిక్ గ్లాసులు, వివిధ రకాల ప్లాస్టిక్ గ్లాసులు కొనుగోలు చేసి నిల్వ చేస్తుంటారు. వీటిని అప్పుడప్పుడు లారీల్లో ఇక్కడి నుండి తరలిస్తుంటారు. కాగా వర్షాలకు అవి తడిసి మురికిగా మారిపోతున్నాయి. వాటి నుంచి తీవ్ర దుర్వాసన దోమలు వ్యాపిస్తున్నాయి. ఈ దోమలు దుర్వాసన పక్కనే ఉండే గృహాలలోకి వస్తుండటంతో చుట్టు పక్కల ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. అక్కడి నుండి వచ్చే దుర్వాసనే కాకుండా దోమలు వ్యాపిస్తున్నాయి. దీంతో చిన్నారులు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారని చుట్టుపక్కల వాసులు ఆరోపిస్తున్నారు. వీటిని కట్టడి చేయాల్సిన మునిసిపల్ అధికారులే పట్టణంలో సేకరించిన చెత్తను ఇక్కడ అమ్ముకుంటుండటంతో ఎవరికి చెప్పుకోవాలో వారికి తోచడంలేదు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఎదురుగా ఉన్న డంపింగ్ వద్దనుంచి పక్కనే ఉన్న బిర్యాని సెంటర్, ప్రభుత్వ అతిథి గృహంలోకి దుర్వాసన, దోమలు వ్యాపిస్తున్నాయి. నిత్యం అతిథి గృహానికి వచ్చేవారికి దోమలు చుక్కలు చూపిస్తున్నాయి. అతిథి గృహంలో ఒక్క క్షణం నిలబడలేని పరిస్థితి నెలకొంది. వెంటనే ఈ ప్లాస్టిక్ కొనుగోలు కేంద్రాలను ఊరు బయటకు తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


నిల్వ చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు

మునిసిపల్ సిబ్బందే ప్లాస్టిక్ అమ్మడం దారుణం

ఈశ్వర్, వికారాబాద్



ప్లాస్టిక్ వ్యర్థాల కోనుగోలు కేంద్రాలను కట్టడి చేయాల్సిన మునిసిపల్ సిబ్బందే ఇక్కడకు వచ్చి ప్లాస్టిక్ వ్యర్థాలను విక్రయిచడం దారుణంగా ఉంది. ఇది మునిసిపల్‌లో ఉన్న పాలక వర్గానికి ఎందుకు కనిపించడంలేదు.

పట్టణంలో నుంచి తరలించాలి

నిరంజన్‌రెడ్డి, బీటీఎస్ కాలనీ, వికారాబాద్



ప్లాస్టిక్ కొనుగోలు కేంద్రాలు పట్టణం నడిబొడ్డున ఉండటం అధికారులకు కనిపించడం లేదా. వాటి నుంచి దుర్వాసన, దోమలు వస్తున్నాయి. మునిసిపల్ అధికారులు ఏం చేస్తున్నట్టు. తక్షణమే వీటిని ఇక్కడి నుంచి తరలించాలి.

పండుగల మాసం..

భాద్రపదం

- దేవతామూర్తులకు, పితృదేవతల పూజలకు ఉత్కృష్టం ఈ మాసం
- శ్రాద్ధ విధులకు అత్యంత శ్రేష్టం

భాద్రపద మాసం అనగానే అందరికీ గుర్తొచ్చేది వినాయక చవితి పర్వదినమే. కానీ వరాహ జయంతి, వామన జననం, రుషి పంచమి, ఉండ్రాళ్ల తద్దె, పితృదేవతల ఉత్తమ గతులు కల్పించే మహాలయ పక్షం.. ఇలా ఎన్నో పండుగలు, విశిష్ట కార్యక్రమాలకు నెలవు ఈ మాసం. దేవతామూర్తులకు, పితృదేవతల పూజలకు ఉత్కృష్టమైనది భాద్రపదం. చాంద్రమానం ప్రకారం భాద్రపదం 6వ మాసం. భాద్రపదమాసంలోని శుక్లపక్షం(మొదటి 15 రోజులు) దేవతా పూజలకు పీత్రిపాత్రం కాగా కృష్ణ పక్షం పితృదేవతల ఆరాధనకు అత్యంత ప్రీతికరమైన కాలంగా పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో ఒంటి పూట భోజనం చేస్తే చాలా మంచిదని, ఆరోగ్యం, ధన సమృద్ధి ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. మాసం ప్రారంభమైన నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వికారాబాద్(ఫీచర్స్)



వినాయకచవితి

భాద్రపద మాసంలో వచ్చే పండుగలలో అన్నింటికన్నా ప్రధానమైనదిగా వినాయచవితిని పేర్కొనవచ్చు. ఈ రోజునే ఆదిదేవుడైన వినాయకుడి ఆవిర్భావం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. ఏపూజ అయినా, వ్రతమైనా, ఏపని ప్రారంభించాలన్నా ముందుగా వినాయకుడిని పూజించడం సంప్రదాయం. భక్తితో గణపతిని ప్రతిష్టించి గరికతో పాటు 21పత్రాలతో స్వామి వారిని పూజించి, ఉండ్రాళ్ల పాయసాన్ని, కుడుములను నైవేద్యంగా సమర్పించడంతో శుభం జరుగుతుందని చెబుతారు.

ఉండ్రాళ్ల తద్దె..

భాద్రపద బహుళ తదియను ఉండ్రాళ్ల తదియగా చెబుతారు. ఇది ప్రధానంగా అవివాహిత స్త్రీలు జరుపుకునే పండుగ. ముఖ్యంగా కన్యలు ఈ రోజున గౌరీ మాతను పూజించి ఉండ్రాళ్ల పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తే మంచి భర్త దొరుకుతాడని, స్త్రీలకు ఐదవతనం వృద్ధి చెందుతుందని హిందూ శాస్త్రాలు చెబుతున్నాయి.

మహాలయ వృక్షం

భాద్రపద పౌర్ణిమతో మహాలయ వృక్షం ఆరంభం అవుతుంది. ఆ రోజుతో మొదలై అమావాస్య వరకు గల 15 రోజుల కాలాన్ని పితృపక్షం అంటారు. ఈ మధ్య కాలంలో మృతులైన పితృలు, పూర్వీకులకు తర్పణాలు సమర్పిస్తారు. శ్రాద్ధ విధులను, పిండ ప్రధానం వంటివి నిర్వహిస్తారు. ఈ మాసంలోపై కార్యక్రమాలు నిర్వ హించడం వల్ల గయలో శ్రాద్ధ విధులు నిర్వహించినంత ఫలం లభిస్తుందట.

అనంత చతుర్ధశి

భాద్రపదమాసంలో వచ్చే శుద్ధ చతుర్ధశిని అనంత పద్మనాభ చతుర్ధశి అంటారు. అనంతుడు మహావిష్ణువుకు గల పేర్లలో ఒకటి. ఈ రోజున శేషతల్పుడిగా నాభికమలముతో శ్రీ మహాలక్ష్మీ సమేతుడైన మహావిష్ణువును పూజిస్తే కోరిన కోరికలు నెరవేరతాయని నమ్మకం.



శుక్ల ఏకాదశి

తొలి ఏకాదశి రోజున పాలసముద్రంలో శేషతల్పంపై శయనించిన శ్రీ మహా విష్ణువు ఈ ఏకాదశి రోజున పక్కకు మరలి పరివర్తనం చెందుతాడు. అందుకే ఈ రోజును పరివర్తన ఏకాదశి అంటారు. అందుకే భాద్రపద శుద్ధ ఏకాదశి నాడు కేదారీ లేదా దశావతార వ్రతాన్ని సాంప్రదాయబద్దంగా ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల కరువు, కాటకాలు తొలగిపోతాయి.

రాధాష్టమి..

ఈ మాసంలో వచ్చే అష్టమి శ్రీకృష్ణ పరమాత్ముడికి చాలా విశేషమైనదిగా భావిస్తారు. ఈ రోజును రాధాష్టమి అని పిలుస్తారు. పవిత్రమైన ప్రేమకు చిహ్నంగా చెప్పబడే రాధాకృష్ణులను ఈ రోజున పూజించడం వల్ల సంసార సుఖం లభిస్తుందని, భార్యాభర్తల మధ్య అనురాగం పెరుగుతుందని ఓ నమ్మకం.

వామన జయంతి

ఈ మాసంలో వచ్చే శుక్లద్వాదశి రోజున మహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన వామనావతారాన్ని ధరించినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున వామనుడిని పూజించి నైవేద్యములు సమర్పించి పెరుగును దానం చేయడం చాలా మంచిదట.

ఉమా మహేశ్వర వ్రతం

భాద్రపద పౌర్ణిమ నాడు మహిళలు ఉమామహేశ్వర వ్రతాన్ని ఆచరిస్తారు. భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించే వారికి సుఖ, శాంతులతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు గట్టిగా విశ్వసిస్తారు.



కృష్ణ పక్ష ఏకాదశి

దీనినే అజ ఏకాదశి, ధర్మ ప్రభ ఏకాదశి అని కూడా అంటారు. పూర్వం గౌతమ మహర్షి చెప్పినట్లుగా ఈ దినాన వ్రతాన్ని ఆచరించిన హరిశ్చంద్రుడు రాజ్యాన్ని, భార్య కుమారులను తిరిగి పొందినట్లుగా పురాణ కథనం. ఈ ఏకాదశి రోజున వ్రతాన్ని ఆచరించడంలో పాటు నూనెగింజలు దానం చేయడం చాలా శ్రేష్టమట.



సమస్యల తిష్ట

- విద్యారంగంలో ప్రతిగికి నోచుకొని ఆమనగల్లు
- ప్రతిపాదనలకే పరిమితమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు
- 17 ఏళ్లుగా సొంత భవనానికి నొచుకొని వైనం
- వసతి గృహాలలో వెంటాడుతున్న సమస్యలు
- చొరవ చూపని నేతలు ● ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణం విద్యారంగంలో పూర్తిగా వెనుకబడి పాఠశాల, కళాశాలలు సమస్యల తిష్ట వేశాయి. నాలుగు మండలాలకు కూడలిగా, రాష్ట్ర రాజదానికి చేరువలో ఉన్న ఆమనగల్లులో విద్యారంగం అభివృద్ధి విషయంలో ఎవరు చొరవ తీసుకోడం లేదు. ఉన్నత విద్య సదుపాయం అందుబాటులో లేక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న విద్యాలయాలలో కూడ అనేక సమస్యలు నెలకొని విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విద్యారంగం అభివృద్ధికి, పేద విద్యార్థుల ఉన్నతికి పెద్ద పీట వేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటున్న అందుకనుగుణంగా చర్యలు చేపట్టడం లేదనడానికి ఆమనగల్లు పట్టణం నిదర్శంగా నిలిచింది. ఆమనగల్లు పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలింది. నేతల హామీలకే పరిమితమైంది. డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి రెండు దశాబ్దాలుగా స్థానికులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న స్పందన లేదు. ఆమనగల్లులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైతే ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి మండలాల పరిధిలోని పేద విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కాగా కళాశాల అందుబాటులో లేని కారణంగా చాలా మంది పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో చదివే స్థోమత లేక ఇంటర్‌తోనే చదువులు చాలిస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడ అసౌకర్యాల నడుమ కొనసాగుతుంది. 2001లో మంజూరైన కళాశాలకు సొంత భవనం లేదు. కళాశాల భవనం నిర్మాణం విషయంలో అధికారుల, ప్రజాపత్రినిధుల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తుంది. ఆమనగల్లు జిల్లా పరిషత్ బస్టాండ్ ఉన్నత పాఠశాలకు సొంత భవనం లేక శిథిలావస్థకు చేరిన పాత ఆసుపత్రి భవనంలో కొనసాగుతుంది. ఆమనగల్లు బాలుర ఉన్నత పాఠశాలలో కూడా గదులు కొరత తీవ్రంగా ఉంది. ఇంగ్లీష్, తెలుగు మీడియం కొనసాగుతున్న ఈ పాఠశాలలో గదుల కొరతతో పలు తరగతులను చెట్ల కింద, వరండాలలో నిర్వహిస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు నీటివసతి లేక నిరూపయోగంగా మారాయి. ఎస్సీ కాలనీలో ఉన్న బాలి కల ప్రాథమిక పాఠశాలలో కూడా అనేక సమస్యలతో కొనసాగుతుంది. గతేడాది ప్రారంభించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనం లేక అద్దె భవనంలో కొనసాగుతుంది. సరైన గదులు, వసతులు నీటి సమస్యతో విద్యార్థినులు వేదనకు లోనవుతున్నారు. సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు అధికారులు పేర్కొంటున్న భవనం నిర్మాణం దిశగా ఎవరు చొరవ చూపడం లేదు. గిరిజన పోస్టుమెట్రిక్ కళాశాల వసతి గృహం మంజూరైన భవన సమస్యతో నేటికి ప్రారంభించలేదు. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలోకి మార్చారు. ఎస్సీ,ఎస్టీ వసతి గృహాలలో కూడ అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. కస్తూర్బా పాఠశాలకు ప్రహరీ లేదు. అక్కడ నీటి సమస్య, గదుల కొరత కూడ ఉంది. ఇప్పటికైన అధికారులు, ప్రజా ప్రతినిధుల చొరవ తీసుకొని ఆమనగల్లును విద్యా రంగం లో అభివృద్ది చేసి విద్యారంగ సమస్యలను పరిష్క రించాల్సిన అవసరం ఎంతైన ఉంది.



శిథిలావస్థలో బీసీ వసతి గృహ భవనం



అసంపూర్తిగా నిలిచిన కళాశాల భవన నిర్మాణం



సమస్యలు పరిష్కరించాలి

ఆమనగల్లులో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి. డిగ్రీకళాశాలను ఏర్పా టు చేసి, జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి. పాఠశాలలు, వగతి గృహాలలో మౌళిక వసతులుకల్పించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలి.

- నేనావత్ సురేశ్ నాయక్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు



ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాం

ఆమనగల్లు పట్టణంలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెస్తున్నాం. జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాం. ఇటీవల సైతం భవన నిర్మాణ ఆవశ్యకత గురించి కలెక్టర్‌కు నివేదించాం.

- కండె హరిప్రసాద్, జడ్పీటీసీ, ఆమనగల్లు

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్న ట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండులు పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక ప్రాంతం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
